దురాశ

అను

ఆశాపిశాచము

—:o:—

రెండవ భాగము

(అపరాధపరిశోధక నవల)

అయినాపురపు సోమేశ్వరరావుగారిచే
రచియింపఁబడినది

పబ్లిషర్సు:
కొండపల్లి వీరవెంకయ్యా అండ్ సన్సు
శ్రీ సత్యనారాయణ బుక్ డిపో
రాజమండ్రి

 [వెల రు 1–0–0

రాజమహేంద్రవరమున
శ్రీ కొండపల్లి ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది

దురాశ

అను

ఆశాపిశాచము

రెండవ భాగము

మొదటి ప్రకరణము

తాయిమా రైనక్షమి ?

శ్రీగోదావరిజిల్లా కలక్టరుగారును పోపుదొరగారు పెద్దాపురపు మకాముసకు సకుటుంబముగా విచ్చేసిరి. ప్రజలలో నాందోళనము బయలుదేఱినది. పోలీసువారి గారాబము హెచ్చినది. బంగారు బలరామమూర్తి పోలీసువారిపై నొసంగిన ఫిర్యాదుపల మిదియుని యందఱును గ్రహించిరి. తమాయుం దెట్టిలో కమునును లేదని నిరూపించుకొనవలసినవిధి పోలీసువారిదై యున్నది. అందులకుఁ దగిన యాధారము లేమియు వారికి గాన్పించుట లేదు. పైపెచ్చు నాఁటిరాత్రి వీరేంద్రకేసరి సుందరరావున కందఁజేసిన లేఖ పోలీసువారే ద్రోహులని సాక్ష్య మిచ్చుచున్నది. సుందరరావున కేమియు దోఁచుట లేదు. దొరగారు చూడవలసిన స్థలములన్నియుఁ జూచినారు. విమర్శన ప్రారంభించిరి. విమర్శనస్థలమున కిటకిట లాడుచుండిరి. నాఁటిరాత్రి బలరామమూర్తియిల్లును, తాలూకాకచ్చేరియును గనిపెట్టుకొనియున్న పోలీసువారు సుందరరావుతో సహా ముద్దాయీలుగా నొకచోట నిలువంబడిరి. బలరామమూర్తి తనతరపు ప్లీడరు కుటుంబరావుతో నొకవైపున నుండెను. సుందరరావుగూడ భుజంగరావను న్యాయవాదిని నియమించిరి. సకాలమునకు విచారణ ప్రారంభమైనది.

న్యాయస్థానమున నడచు విషయములెల్ల బాలకమహాశయు లెఱింగినవే కావున నావిషయములతో గ్రంథబాహుళ్య మొనరించుట కిష్టము లేక ముఖ్యాంశములు మాత్రమే వ్రాయుచున్నాను.

వాది బలరామమూర్తి చెప్పిన విషయములు:—

“వీరేంద్రకేసరి నాయిల్లు దోచుకొందునని, నాకును పోలీసు వారికిని గూడ నుత్తరములద్వారా తెలియజేసియున్నాడు. అది వఱకు లాల్‌చందుగృహముగూడ నిట్లేదెలియజేసి దోచుకొనెను. ఆయుత్తరమును గాంచి సుందరరావుగా రగుదెంచి నాధనమంతయు మూటగట్టి రహస్యముగా రెండవ కంటివాఁ డెఱుంగకుండ తాలూకా ఆఫీసులోనుంచి యుచ్చుట మాత్రము గొలదిగా రక్షకభటుల నుంచుద మనియు లాల్‌చందానియింటి యొద్దవలె మీయింటియొద్ద జాలనుంచి యుంచునునియు నీవుఁ గూడ మీయింటిచెంతనే యున్నచో మీ యింటియందే సొమ్మున్నదని మీయింటికే వీరేంద్రకేసరి వచ్చునని యు, వచ్చినవెంటనే పట్టుకొందుమనియు, రాకున్న సొమ్ము నిలచు ననియు దెలుప నాయుక్తి బాగున్నదని యంగీకరించితిని గాని నేను మాత్రము నా సొమ్మిచ్చుటనున్న నిచ్చుటకే యుందునని యంటిని. అప్పుడు సుందరరావట్లు చేయుట హానికర మనియు, నీవచ్చుటనున్న సొమ్మిచ్చుట యున్నదని వీరేంద్రకేసరి యనుకొనును ననియు, అప్పుడు మోసము వచ్చుననియు, నా కెఱింగింప నదికూడ సత్యమే యని యంగీకరించితిని. దానికి దారుణముగా వీరేంద్రకేసరి యెట్లో లోనఁ బ్రవేశించి నా యినుపపెట్టె నవరించి చిరాయూవర్గాలను బట్టు కొనిపోవుచు సొమ్ము దొరుక లేదనియు చిరాయూవర్గాలు పట్టుకొని పోవుచుంటిననియు వీరేంద్రకేసరి సుందరరావున కుత్తరము వ్రాసి విడలిపోయెను. ఇంతవఱకు బాగుగానే జరిగినది. వెంటనే సుందర రావుగారు మాయింటి చెంతనుండి వెడలిపోయి తెల్లవారినతరువాత

వచ్చి సొమ్ము దెచ్చుకొనుటకు నన్ను రమ్మనిరి. నేను వెడలితిని. ఈ లోపున తహశ్శీలుదారుగారు కూడ వచ్చేసిరి. తాళములు దీసి లోని కరిగి యినుపపెట్టె దెఱచిచూచితిమి. సంచులలో సొమ్ము లేదు. గల్లంతయిపోయి యున్నది. సొమ్ము వీరేంద్రకేసరి యపహరించెనని ప్రజలు అనుమానింతురని తలంచి వీరెల్ల కుమ్మక్కుజేసి తాలూకాలో నున్న నాసొమ్ము నపహరించి నాపాలిటికి వీరేంద్రకేసరులైరి. ఇది తప్పక పోలీసువారి ద్రోహమే గాని మఱియొకటి కాదు. ఏలినవారు న్యాయమాలోచించి తీర్పు నొసంగగలందులకు కోరుచున్నాను" అని యనెను.

"అయ్యా! సుందరరావుగారూ! బంగారు బలరామమూర్తి చెప్పుకొనిన దంతయు వింటిరిగదా? మీరు చెప్పుకొనున దేమైనఁ గలదా?" అని దొరగారు సుందరరావు నడిగిరి.

వెంటనే ముద్దాయిల తరఫున సుందరరావుగారు లేచి యిట్లనిరి:—

"బంగారు బలరామమూర్తిగారు చెప్పిన విషయము లన్నియుఁ గూడ సత్యములే గాని మేము చెప్పుకొనవలసిన విషయములు గూడ గొన్ని కలవు. రహస్యకథలలో ద్రోహ మెవ్వఁడో గనిపెట్టుట నేటి మధ్యాహ్నము వఱకుఁ గష్టముగానే యుండెను. ఇప్పు డారహస్యో ద్భేదన మైనది. నేఁడు శ్రీ శ్రీ శ్రీ కలక్టరుదొరగారు కేసు విచారించెద రను భయమున నెం. 11౮౬, ౪౮౭ నులు గల గస్తుకథలు పరారయ్యె పోయిరి. వారి, వారికుటుంబములను రెస్టు చేసితిమి. వీరేంద్రకేసరి యుత్తరము జూచినపిమ్మట బలరామమూర్తిగారు చెప్పిన విధముగా నను మిగుల నమ్మకముగా వర్తించుచున్న నెం 1106, 985, 1034, 7౮6 నులుగల భటులసహాయమున సొమ్మంతయుఁ దాలూకాకచేరికి జేర్పించి వెంటనే యింకను భటుల కానాటి గస్తీవార్త తెలియజేయుటకుఁగు

మిచ్చి 1034 నొక నైపుణకును, 706 నొక నైపుణకును బంపితిని. బండిలో ద్రవ్యమును తాలూకాలో 1106, 985 నంబరులే పెట్టిరి. తరువాత నేమిజరిగినదో భగవంతునకును, వీరేంద్రకేసరికిని పైనెంబరులుగల భటులకును దక్క నన్యులకును దెలియదు. అరక్షకభటులే తుచ్ఛద్రవ్యమును కాసించి వీరేంద్ర కేసరికి రహస్య మొసంగించి యుందురని యూహించుచున్నాను. అంతియేగాని మే మట్టి యన్యాయమున కొడిగట్టలేదని న్యాయాధికారులకు వినయపూర్వకముగా విన్నవించుకొనుచున్నాను. వీరేంద్ర కేసరి మిగుల నేర్పరి. చతురుండు తన నేర మితరులమీద కత్యద్భుతముగాఁ ద్రోసివేయు నేర్పుగలవాఁడు ఏవిషయమైనను బూర్తిగా చక్కఁబెట్టుకొనుట కవకాశము లేకుండ బోలీసువారి నూదరఁగొట్టుచాకచక్యముగలవాఁడు. కావుననే మేము చేతకానివారివలె నిందలపాలఁ బడియుండవలసి వచ్చినది. పారిపోయిన భటులు దొరికిననేగాని యింకలిరహస్యము బయటికిరాదు. ఇది పాతిపోయిన రక్షకభటుల ద్రోహమేగాని మాపోలీసువారిది గాదు. కావున కోర్టువారాలోచింపఁ గలందులకు గోరుచున్నాను" అని చెప్పెను.

అప్పుడు వాదివైపు ప్లీడరు గుంటూరు బరావు లేచి సుందరరావు నిట్లు ప్రశ్నించిరి.

కుటుం—సుందరరావుగారూ! సొమ్ము కొంచెచో నుంచవలసి వచ్చినపుడు బాధ్యతగలవారియొద్ద నేగినపై నచ్చుట నుంచవలసినవిధి గదా? అట్లేల చేసితిరి గాదు?

సుంద—దానిని రక్షించుబాధ్యత బలరామమూర్తిగారి కెంత గలదో మాకును నంతియే గలదు. మేమే యాబరువు మానెత్తిపైఁ బెట్టుకొంటిమి. అదిగాక బలరామమూర్తిగారికి వెనుకయునదా నెవ్వరును లేరు. ఆఁడువారి యుంచుట సమంజసము. బలరామమూర్తి సొమ్మున్నచోట నున్నచో లాభము లేదు. ఈకారణములచే మీ జెప్పినట్లు చేయుట కవకాశము లేకపోయినది.

కుటుం—మీరు చెప్పిన నెంబరులు గల భటులు సొమ్ము తాలూకాలో నున్నదనుట రహస్యము వీరేంద్ర కేసరి కెట్లుగఁ జేసినను కొందు. రహస్యము దెలిసినంతమాత్రమున సన్నితాళములలో బంధింపఁ బడి, యింతమంది రక్షకభటులు స్వాధీనములో నున్న సొమ్మెట్లాతఁ డపహరించనగును?

సుంద—ఊహాతీతమైన యుంటేనుది. ఆ మార్గమేదియో యూహించుట కవకాశమే యున్నచో నేరస్థు లప్పుడే దొరకియుం దురు. ప్రపంచమునందు నూహించుట కనువగు నన్ని మార్గము లూహించి చూచితిని. కాని లాభము గలుగలేదు.

కుటుం—వీరేంద్ర కేసరి మీ కంద జేసిన యుత్తరము గాంచి విడలిపోయి యుదయమువఱకు మాకు రాలేదని బంగారుమూర్తి చెప్పుచుండెనుగదా? మీ రెట్లు దాని విడలితిరి ?

సుంద—ఆతఁ డొకవేళ తాలూకాకు వచ్చునేమో యని యచ్చటనుబోయి యుదయమగువఱకు నచ్చట రహస్యముగా వేచి యుంటిని.

ఇంతలో సరిగా కలెక్టరుదొరవారి పాదములచెంత కొకబాణ మువచ్చి పడినది. అది యేమూలనుండి వచ్చినదో గనుగొనినవా రెవ్వరును లేకపోయిరి. నలుదిక్కులను జూచిరి. ఎవ్వరును గానరా లేదు. అంతమందిలో నాబాణ మెవ్వరు వేసిరో గనిపెట్టగలవా రెవ్వరు? దొరగారు బాణమును దీసి చూచి దానియందున్న యుత్తరము విప్పి దానిని జదివి సంగతి తెలుపుమని తన చెంతనున్న భాషాంతరి కరణమున (Translator) కొసంగెను.

దానిని గైకొని యతఁడు కొ—వాక్యమే చదువుచుదాని నాంగ్లే యభాషతో కలెక్టరుగారి కాతఁడు చెప్పదొడంగెను. శ్రీ శ్రీ శ్రీ గోదావరిజిల్లా కలెక్టరుదొరవారి దివ్యసన్నిధికి—

వీరేంద్రకేసరి వ్రాయు విజ్ఞాపన :—

అయ్యా !

ఈ నేరమున సుందరరావుగారుగాని, కామేశ్వరరావుగాని, 116, 985 నెంబర్లుగల పోలీసుభటులుగాని నిర్దోషులని మీకు తెలియఁగఁ జేయుచున్నాను. ఆ బలరామమూర్తి ద్రవ్యమపహరించినది నేను. నన్ను గురించి యొక రాజదళోఁ బయట కోర్వఁజాలక సమస్తవిషయములను మీకు తెలియఁగించుచుంటిని. పోలీసువారి రహస్యము తెలియుగుట కేమార్గము మంచిదాయని యాలోచించి యొకనాఁడు నే నాకస్మికముగా 1106 985, నెంబర్లుగల భటులను బట్టుకొని క్లోరోఫారమొసంగి వారిని నాగుహయందు బంధించి వారి దుస్తులు, వారి వేషము, టోపీ మొదలగునవి యున్నియు నిపుణులగు నాయనుచరుల కొసంగి పోలీసులో విడిచిపెట్టితిని. ఎవ్వరును నిరహస్యము గమనింపనే లేదు. నా చెప్పుడును సుందరరావుగారి ననుసరించియే తిరుగుచుండుటచే బలరామమూర్తి రహస్యము వారు దెలిసినది. నే నప్పుడొక బండివాని వేషము ధరించి యాబండికొక యెద్దుబెట్టి దానియందు దిసుక సంచులుంచి నాయనుచరునొకని నంపించితిని. నే నావీధినే పోవుచుండ నాయనుచరులు నన్నాఁ పాలుబట్టి నాబండియే నిలచి యుండు ద్రవ్యతో నున్న సంచులఁ బెట్టి గుప్తముగఁ బైకప్పు గుడ్డలుగట్టిరి. బండిలోనున్న యిసుకతోఁ డిక్కి సంచులు నా గృహమునకు. ఇంతట తాలూకాకు జేరితిమి అప్పుడు పోలీసులో నున్న నాభటులే యాసంచులను లినపపెట్టెలో భద్రముగా బెట్టిరి. అట్లు పెట్టినవి యిసుకసంచులే గాని ద్రవ్యమున్న సంచులు గావు. ఈవిధముగా సొమ్ము నాకుఁ జిక్కినది. నాబండియెద్దు నేను దీసికొని వెడలిపోయితిని. ద్రవ్యము నాపరమైనది. నేరము పోలీసువారిపరమైనది. అట్లు బడవలయుననియే సొమ్ము దొరకలేదని సుందరరావుగారికి వ్రాసితిని. ద్రవ్యము నాపరమైన వెంటనే వీలుచూచుకొని రహస్యముగా నా యుత్తరమే బలరామమూర్తి యింటఁ దూఱి చితా

యావర్జాలు లంకించుకొని వెడలిపోయితిని. నాకు సొమ్మునను, చితా యావర్జాలును దొంగిలికినవారెవ్వరోదంటేమిది ఇంకాసుందరరావు వగైరా లందఱును నిర్దోషులు. ఇది యంతయు హాస్యాస్పదాధముని బట్టజాలని సుందరరావు తెలివితక్కువవలన సంభవించిన విపరిణామము నీటిలోని జాడలు దీయగలనేర్పరి పరిశోధకుండుగా లభించిననేగాని నేరస్థుడు పట్టుబడడు. అందులకై ప్రయత్నించుచుండు. యథాప్రకార ముగా లాభనష్టపుకాతా ననుసరించి బలరామమూర్తి సొమ్ము బల రామమూర్తికి బంపివేసెదను అతనికివచ్చిన లాభమే బీదలకు బంచి పెట్టెదను. వారమునదినములలో సొమ్మును చితా యావర్జాలును బలరామమూర్తి కందజేయుగలను. మాధవలాలును జంపినవానిని బంధింపనంతకాల మీవిషమస్థితు లిట్లే యుండును.

(కేసరిగుర్తు) "వీరేంద్ర కేసరి"

ఆయుత్తరమంతయు విని కలక్టరుగా రాశ్చర్యపడిరి. తమ తెలివి తక్కువనుగూర్చి పోలీసువారు లజ్జపడిరి. సంగతిసందర్భము తెలియంగ కుండ పోలీసువారిపై నేరస్థాపన మొనరించితిరిగదా యని బలరామ మూర్తి విచారించెను.

ఎట్లయిననేమి ? రహస్యమేదియో బయటబడినది. కలక్టరుగా రచ్చట చేరిన పెద్దాపురపు వాస్తవ్యుల నందఱింగాంచి "యీవీరేంద్ర కేసరి యెట్టివాడు ?" అని ప్రశ్నించిరి. ప్రజలెల్ల రేకగ్రీవముగా నంగీకరించినాడు తే వని నుడివిరి.

ఇంతలో లాల్ చందు పరుగుపరుగునవచ్చి:—

"అయ్యా ! సుందరరావుగారూ ! చూచితిరా ! వీరేంద్ర కేసరి ధర్మము. తా నెట్లాడినో యట్లె యుత్తరము తూచా తప్పకుండ జేయు చున్నాడు. నాచితాయావర్జాలను, లాభనష్టము కాతా ననుసరించి నాయసలుద్రవ్యము నాకు పోస్టులో బంపించినాడు. ఇప్పుడే యందు

కొంటిని. ఆహాహా! ఎట్టిధర్మాత్ముండు. ఎట్టి సత్యవ్రతుండు. ఓహో హో! నే జిక్కిన ద్రవ్య మింతధర్మముగా మరల నెవరివారి కిచ్చు పుణ్యాత్ముం డీదినములలో నెవండుగలండు ? ఇప్పుడు నాకు వచ్చిన దొరసొత్తునుగాక. నష్టమేలేక.. నా అసలుద్రవ్యమును నూటికి 0-12-0 వడ్డి చొ॥ నాస్తికైన వడ్డియును నాకుఁజేరినవి. అంతకు హెచ్చుగా నున్న వడ్డీయీ మొత్తమును తీసికొని ధర్మ మాచరించెను. ఓహోహో హోహో! నీవె ధన్యుండవు" అని వెఱ్ఱివానివలె గంతులు వేయజొచ్చెను.

ప్రజలెల్ల రాయాంశమును విని సంతోషించిరి. దొరగారితని సుగుణవర్తనమును విని యెంతయో బొగడిరి అచ్చటనున్న యా బాలవృద్ధాదు లాతని నాశీర్వదించిరి. పోలీసువారిపైకి వచ్చిన నేరమంతయు నుంచుకినిపోయినట్లు విడిపోయినది. బలరామమూర్తియా శయమాంతయు దాటిపోయైనది.

రెండవ ప్రకరణము

పరమేశ్వరవిలాసమట్లున్నది

క్రమక్రమముగా వెలుఁగు వచ్చుచుండెను. ఈసమయంబున కొందఱు పోలీసుభటులను వెంటఁబెట్టుకొని సుందరరావు ~~కాంతారావుగారిని తీసుకొని~~ చామర్లకోటవైపున పెద్దాపురమున కొకమైలు దూరమునఁగల పెద్దసత్రముచెంతకువచ్చిరి. ఇప్పటికి వెలుఁగుకూడ బాగుగా వచ్చినది. ఆసత్రమునకుఁ గొంచెముదూరమున రాజబాట కడ్డముగాఁ బదిగజముల మేర నాలైదు గజములలోతువఱకు త్రవ్వివేయబడి మార్గావరోధము కలిగింపఁబడియుండెను. అట్లు త్రవ్వఁబడినగోతి

లో నొక చలనహేతుకశకటము తల క్రిందుగా బడియుండెను. ఆ శకట మెవ్వరిదాయని సుందరరావు పరికించి చూచెను. అది శ్రీ గోదావరిజిల్లా కలక్టరుగారిదని గ్రహించి భటులసహాయమున ప్రయత్నముమీద మోటారు నివలకు దీయించెను. దానిని నడుపువాడు మాత్రము దాని క్రిందబడి మరణించెను. మోటారు బూర్తిగా జెడి పోయెను.

ఇంకాగోతియుం దెవ్వరును లేరు. అట్లయినచో కలక్టరుగారును, వారి యర్ధాంగియగు మేరీవారిన్ దొరసానిగారును, వారి దలాయితు రామస్వామియు నేమయిరి? కడదినరేయి వారిందఱును పెద్దాపురము నుండి కాకినాడకు బయలుదేఱిరి దారిలో నే యుపాంతరము వచ్చినది కాబోలును. ఈ యుపాంతరము వచ్చుట కేమికారణమో యెవ్వరి కిని దెలియుట లేదు. కామేశ్వరరావును రక్షకభటులును నీవిషమయ స్థితికి నెరవులై పోయిరి. సుందరరావుమాత్రము మేదియొకకాగితమును దన జేబులోనుండి దీసి దానిని జూచుచుండెను అట్లు జూచి చూచి రక్షకభటులను రమ్మని సంజ్ఞయొనర్చి కుడివైపునున్న డొంకలు దాటి పొలములోనికి కరిగెను.

అచ్చట వరుసగా బదునాలుగురు పెడతెఱకట్టలు విఱిచికట్ట బడి, యొకరికాలితో నొకరికాలికి లంకవేయబడి యొందఱును గలిపి లంకవేసి కట్టిన పెద్దమోకుపగ్గము సమీపమునగల జువ్విచెట్టునకు గట్టివేయబడియుండెను. సుందరరావునకు దగ్గర తదన్యుల కందున్న రహస్య మేదియో బోధపడుట లేదు. వెంటనే జువ్విచెట్టునకు గట్ట బడియున్న త్రాటిని విప్పించి, తాము దెచ్చిన శృంఖలములు వారికి దగిలించి, రక్షకభటులమధ్య నాదస్యుల నుంచి వారినెల్ల పెద్దాపురము నకు దోడ్కొనివచ్చి బంధించి దస్యుదళనాయకుని మాత్రము వారలకు దోడ్కొనివచ్చి తనస్థానమున గూర్చుండి, యిరుద్వారముల చెంతను

రక్షకభటుల గాపుంచి సుందరరావు దస్యుదళనాయకునితో నిట్లు మాట్లాడెను.

సుంద—నాగన్నా! ఇప్పుడు నీస్థితి యెంతవఱకు వచ్చినదో నీవెఱింగియేయుందువు. నీదుష్టచరిత్ర లోకమునకు వెల్లడియైనది. ఇప్పుడు పాఱిపోవుటకైన నవకాశము లేదు. ఇప్పు డేమందువు?

నాగ—అనుట కేమున్నది? పట్టుబడితిని. ప్రాణములపై నాసవిడిచితిని.

సుంద—నిజ మెఱింగించినచో నీకేమైన లాభ ముండునేమో!

నాగ—దాచుకొనకుండ సర్వ మెఱింగింతును అడుగుము.

సుంద—సంతోషము. కలక్టరు వారి నేమి చేసితివి?

నాగ—వారు నాస్వాధీనమందు లేరు. మేము పదునాలుగురము నరేంద్రకేసరిచే పట్టుబడితిమి. అతఁడే దెబ్బలుతిని యొడలు తెలియక పడిపోయియున్న దొరగారిని వారి యర్ధాంగిని, దలాయతును దీసికొనిపోయెను.

సుంద—వారిని బట్టవలయునని నీవు ప్రయత్నించితివా? నరేంద్ర కేసరి ప్రయత్నించెనా?

నాగ—కలక్టరుగారిని బట్టవలయునని నా యాశ కాదు. లక్షాధికారియగు సిరిపురపు సీతారామయ్యగారు భార్యాసమేతముగా విజయనగరము వివాహమునకై వెడలుచుండిరని తెలిసి వారిని దోచుకొనుట కట్టియుక్తి బన్ని గోతిపైఁ జాపగప్పి మంటిపొరతో బాగుచేసితిని. ఇంతట మోటారువచ్చినది. ఆగోతిలో బడినది. బండిలోనున్నవారు హాహాకారము లొనర్చిరి. గోతిలోఁబడి దెబ్బలుతిని మూర్ఛమునింగి యున్నవారిపై నాయుధములు వినియోగింపవలసిన పని లేదు. కావున మాయాయుధములన్నియు బైన నేయుంచి మేమందఱమును గోతదిగితిమి. నరేంద్ర కేసరి చటాలునవచ్చి మమ్ము ముట్టడించెను. పాఱి

పోవుటకైన నవకాశము లేక మేము దీసికొనిన గోతిలో మేమే బడి పోయితిమి. నన్ను బంధించి, దెబ్బలుతిని పడిపోయియున్న నా నుద్వారను భుజములపై వైచుకొని తనసైన్యముతో వీరేంద్ర కేసరి వెడలిపోయెను.

సుంద—ఎంతటి ద్రోహ మాచరించితివి? సరే. వెనుకటి విషయములన్నియు నిన్నడిగెదను? సమాధాన మిచ్చెదవా?

నాగ—తెలిసిన తప్పక దాచుకొనను.

సుంద—ముందిది నీహితుండను కాంతారావా వచ్చుట?

నాగ—ఇంతవఱకు మీరు గ్రహింపనే లేదా? మీచే బంధింపబడిన బుడబుక్కలవాడే కాంతారావు.

ఆవాక్యములు విని సుందరరావు నిశ్చేష్టుండైపోయెను. ఒక్క క్షణమేమియు మాట్లాడజాల కట్టె యూరకొని మరల నిట్లు ప్రశ్నించెను.

సుంద—అట్లహా! సరే. ... నాగేశ్వరస్వామి ... హరిపురుషోత్తమరావు నీ కాంతరంగికమిత్రుండెట్లయ్యెను?

నాగ—నిజమైన హరిపురుషోత్తమరావును నేను బంధించి మ్లేచ్ఛులతో పోలికనే యున్న భీమారావును నా యనుచరు నొకని స్థానమున నిల్పితిని.

సుంద—గొప్పవాడవు ఎంగుణములు జేసితివో యట్టి పని వానిచే నేల చేయింపలేదు?

నాగ—కార్యసాధనమున కుపక్రమించితిని. అంతలోననే పిడుగుబడినట్లు ప్రప్రథమముననే వీరేంద్ర కేసరి సహాయమున వానిని నీవు బంధించివైచితివి. ఇంకేమి చేయగలను

సుంద—ముందటి సిక్కులలో చామర్లకోట పోలీసువారు గూడ గలరా?

నాగ—లేరు. లేరు. సివిలనే రక్షకభటులును మోసపోయిరి.

సుంద—బందీవారిని గూడ మీ జట్టులోని వారేనా?

నాగ—కాదు గాని మేము చెప్పినట్లు చేయుటకును—కని నెలకొక్కంటికి ఐదురూపాయలు వారి కిచ్చుటకును గూడ నిర్ణయము.

సుంద—నీ వీదొంగవృత్తిలో నెందులకు ప్రవేశించితివి?

నాగ—కాంతారావు వ్రాసి యిచ్చిన తనఖాదస్తావేజుపై దొంగతనముగా నేను చెల్లుబెట్టితిని. ఆరహస్యము బయటఁ బడుటచే గోడదాటుటకంటె నా కింకేమి గత్యంతరమున్నది. ఒకమారు గోడ దాటినవాని కనవరతమును గోడదాటుటయే వృత్తిగదా?

సుంద—కాంతారావు వ్రాసినది దొంగదస్తావేజేనా?

నాగ—అగును.

సుంద—నీవె వ్రాయించితివా? అందు నీకు వాటాయెంత?

నాగ—నేనే వ్రాయించితిని దస్తావేజుపై నప్పిచ్చినట్లు సాక్షులచే నొడంబరచితిని భూములు చూచినట్లు నన్నె నియమించెను భూములున్నవనియు, చాలను చినవనియు నమ్మకబుట్ట వచించి డబ్బిప్పించి పదునైదువందలు పుచ్చుకొంటిని.

సుంద—ఎంతమోసగాడవు చెల్లుబెట్టినందుకు మరల బుచ్చుకొను నిర్ణయమున్నదా?

నాగ—మొదట చెల్లుబెట్టు విషయము గూడ పదునైదు వందలలోనే యున్నదిగాని—కార్యమైన తరువాత బెదరించి యొకటి రెండువందలు లాగవలయు ననుకొంటిని.

సుంద—ఇట్టి దుర్గుణాభిప్రాయుండగు నీవెందో రహస్యముగా బడియుండక మాతో వైరమున కేల సిద్ధపడితివి?

నాగ—యావజ్జీవమును రహస్యముగా బ్రదుకుట కష్టము కేక.

సుంద—వీరేంద్రకేసరి పేరుతో నాకుత్తరము వ్రాసినది నీవేనా?

నాగ—ఔను. నిజమైన వీరేంద్రకేసరి యారహస్యమును గనిపెట్టియే కేసరిగుర్తు నేర్పాటు చేసికొనెను.

సుంద—కాంతారావా ఈ సంగతి యెఱుంగుదువంటివి గదా? కుంద నలా లడిగినప్పుడు సాక్ష్యమిచ్చి వెళ్ళితినని యింక పదిపన్నెండు దినము లలో నొసంగెదనని యొడంబడికయు త్వర మేల నొసంగెను?

నాగ—నేను సహ మను జూచుకొని దస్తావేజుపై చెల్లుపెట్టి వాని నాక్షేపింపవలయు నని వెడలితిని కాని యూరక పర్యవసానమైనది కాదు. రాగానే నన్నుఁ గలసికొమ్మని చెప్పవలసినదిగా వానియింటి యొద్ద చెప్పి నేను నాయింటికి బోయితిని ఇంతలో మీపోలీసువారి శుభలేఖ నాకందినది. కథ తెలియవచ్చెను. అతఁ డాయువంత మెఱుంగ కట్లు వ్రాసియిచ్చెను.

సుంద—నీవు ధనవంతుఁడవు గదా? ఇట్టి ద్రోహ మాచరిం చుట కేమికారణము?

నాగ—లక్షలు గలవాని కొక లక్ష హరింపవలయు నను నాశ యుండకుండ నుండునా?

సుంద—స్వల్పలాభము నపేక్షించి కాంతారావు కూడ నీ నీచోద్దేశమున కనుమతించెనా?

నాగ—ఆశాపిశాచపీడితునకుఁ బసిబిడ్డయుపరిజ్ఞానముండునా?

సుంద—దస్తావేజుపై నీ వెప్పుడు చెల్లుబెట్టితివి?

నాగ—మాధవలాలు చనిపోయెనని విని కుందనలాలును బరామర్శింపవలయు నని వెడలితిని. అప్పు డాతఁడు కాగితములఁ బరి శీలించుచుండెను. పరామర్శయైనపిమ్మట “పనికివచ్చు కాగితములన్ని యు జాబితా వ్రాసిపెట్టు” మని నన్నుఁ గోరెను. అట్లేయని వ్రాయు చుండగా గాంతారావు వ్రాసియిచ్చిన తనఖాదస్తావేజు గాన్పించినది. మాపరతుల ప్రకార మాతని కెఱిఁగింప వచ్చునుగదా యని దానిపై జడిచప్పుడు లేకుండ చెల్లుబెట్టితిని.

సుంద—ఔనా? కుందనలా లడిగినప్పు డేమి చెప్పవలయు ననుకొంటివి?

నాగ—గడచినదియు నే చెప్పినదంతయు వాస్తవమే యని యు, మీరు మాయమయే నా చేత వ్రాయించెననియు, దీనిలో జమకట్టుట మరచిపోయెననియు, సొమ్ము పోయినదికాని లేకున్న నిలువ లేదా గన బడియుండుననియు నచ్చచెప్పి నమ్మించితిని. అట్లు చెప్పినచో నా తండ్రి నమ్మితీరును.

సుంద—అట్టి నమ్మకమున్నవాఁడ నేలపాలైపోయితివి?

నాగ—కాంతారావువలన వారహస్యము బట్టబయలయిపోయి నష్టము పాలైపోక చేయునదేమున్నది? ఈ కాగితము మేరకు వాయిదాల మాసములలో బయలుబడినచో నాకన్న గడగండు నేను తీర్పునవై యుందును. ఇప్పుడు మాధవలాలు గతించుట—మరునాఁడే దస్తావేజుపై ద్వంద్వపడి చెల్లుబెట్టుట—నాఁడే నాగుట్టు వెల్లడియగుట—ఇంకేమైన నున్నదా? నిజము నడు నేను పాపాత్ముడను గాకున్నను నామాట లెవరైన నమ్మెదరా? మాధవలాలును జంపి 22176 రూపాయిలపై చిలుకు పారించి దస్తావేజుపైఁ జెల్లుబెట్టినవాడను నేనే యని యనుమానించి తన్నుతీకంబ మెక్కింపరా? ఈ యనుమానము చేతనే నోడ దాటితిని.

సుంద—నిజమైన వీరేంద్రకేసరి వృత్తాంతము నీకేమైనఁ దెలియునా?

నాగ—తెలియుట కేమున్నది. అతఁడే పాతూరి వీరన్న.

సుంద—ఆసంగతి నాకిదివఱకే తెలియును. అతఁడు మిగుల బీదవాఁడుగదా? అతనికంత ధనమెట్లు వచ్చినది?

నాగ—నాకు తెలియదు.

సుంద—నీకును, వీరన్నకును విరోధమేల వచ్చినది?

నాగ—కాంతమ్మసంగతి మీరెఱుంగుదురు గదా?

సుంద—ఎఱుంగుదును. వీరేంద్రకేసరి వానములోనున్న దిన ము.న న్వయమాగ జూచితిని. వీరేంద్రకేసరిచెంత నేదియో మళయాళి

మంత్రిమున్నది. అద్భుతగుణసంపన్నుఁడు. అట్టి చిత్రచరిత్ర గలవాని నిదివఱ కెన్నఁడును జూడలేదు.

నాగ—ఆ కాంతమ్మ తలిదండ్రులు మిగుల బీదవారు. అందుచే గాంతమ్మ నమ్మి యాద్రవ్యముతో జీవింపవలయునని చూచుచుండిరి. నేనాపిల్ల గుణరూపాదులను గాంచి వరించితిని. కాని మావాండ్రా సంబంధమున కంగీకరింపలేదు.

ఎవరి కిష్టము లేకున్నను వధువుకైన నిష్టముండునేమో యని చూచితిని ఆమెకు నాయందిష్టమున్నట్లు గానరాదు. ఆమె వీరన్నను వరించినది. అట్టి సూచనలు గన్పడుచున్నవని యొక వృద్ధాంగన నాకెఱింగించినది. కాంతమ్మను స్వయముగా నడుగవలయునని యొకనాఁడా వృద్ధాంగనచేతనే గాంతమ్మను చెఱువుచెంతకు నాయోపాయమున రప్పించి యామెచే నేను దిరస్కరింపఁబడియు, వివాహపిశాచపీడితుఁడనై యామెను బలాత్కరింపఁ బోయితిని. అప్పుడా ప్రాంతమున నుండి పోవుచున్న వీరన్న కాంతమ్మ యాక్రందనమును విని చటాలున వచ్చి నన్నుఁగొట్టి యామెను విడిపించుకొనపోయెను. మా వైరమున కదియే బీజము.

సుంద—వీరన్న మిగులబీదవాఁడుగదా? అతఁడు మాత్ర మామెను బెండ్లియాడుట కోలి యివ్వఁగలఁడా?

నాగ—ఇవ్వలేనిమాట వాస్తవమేగాని యెవని నెత్తినో గొట్టి యొసంగఁదలఁచి యుండును. ప్రాయశః యందుకే మా శివలాలును జంపి యాద్రవ్య మపహరించి యుండును. అతని యాశయు నిట్లు ఫలించినది. అతఁ డదృష్టవంతుఁడు గావుననే నాకండ్లలో గారమును గొట్టి నాచేతికిఁజిక్కక కాంతమ్మను దప్పించుకొని పోయినాఁడు.

సుంద—సరి బాగున్నది. సీజట్టింకు నెంతమందియున్నారు?

నాగ—ఇంకను బదునాఱుగురున్నారు.

సుంద — వారి పురుషోత్తమురా వెచ్చట?

వాగ — అతఁడు మా బసలోనే యున్నాఁడు.

సుంద — మీ బస యెక్కడ?

వా — చెప్పను.

సుంద — ఇంక నన్ను దక్కించుకొని మీ బసకు బోవలయునని యున్నదా?

వాగ — అది ప్రాణికోటికి సహజము.

సుంద — నీవు చెప్పనంతమాత్రమున నేను దెలిసికొనలేనా?

వాగ — అది పరమేశ్వరవిలాసము.

సుందరరావింకేమియు బ్రశ్నింపక వానిని గాఢ బాధించి తగినశాస్తిచేసి యామెగారితోడ నొకతనముచారి కెదిరింపించెను. ఈనువా తార్కికత్వము గల బుద్ధిచాతుర్యముచే జేసిన త్రాంమునుండి నాగాసు గనఁడా నాటియుదయ మందిన కమ్మకారణముం గ్రహించి యు నుండి పోయెను.

మూఁడవ ప్రకరణము.

సుడిగాలి.

వాగస్వామియు, నాని యనుచరులును బట్టుబడి సుమారు రెండు వదినములు గావచ్చినది. ఎప్పటికప్పు డేమి చేయవలయునో దెలియక సుందరరావుఁ గొట్టుకొనుచుండెను. హాత్యజరిగిన సుమారు పది గానములైనను వింతవలె కాహాంతకుని జాడయైన గనుగొనఁజాలక స్థలవ్యవహారములలో బడి బుఱ్ఱ విరుకగొట్టుకొనుచుండెను.

ఒకనాఁటియుదయమున సుందరరావేమియో యాలోచించు చుండ నొకమహమ్మదీయుఁడాలసిచేతి కరుదెంచి సలామొనర్చి

వారతనిచే నాహ్వానింపబడి యొకచో కూర్చుండిన పిమ్మట నాయిరువు రును నిట్లు సంభాషణకు దొరకొనిరి.

సుంద—అయ్యా! తమరెవ్వరు? వచ్చినపనియేమి?

అ-ర—అయ్యా! నాపేరు అబ్దుల్ రజాక్; నేను నేరాధికార హత్య పరిశోధకుడను. ఈగ్రామంబునం బదిమాసములక్రిందట నేదియో హత్యజరిగినదంట. ఇంతవఱకా హత్యాపరాధిని నెవ్వరును బట్టుకొన జాలకపోయిరంట. అందుచే దొరతనమువారు నన్నీకార్యమునకు బంపించిరి. ఇదిగో! అధికార పత్రము.

సుందరరావా పత్రము గైకొని చూచి చాలసంతసించిరి.

అ-ర—ఇదిగో! దీనినిగూడ జూడుడు.

అని యింకొక కాగితమిచ్చెను. సుందరరావా కాగితముగూడ గైకొని చూచెను.

"పోలీసువారా వ్యవహారమును విరమించి, యిదివఱ కొనర్చిన పనియు, దానిఫలితమును అబ్దుల్ రజాకున కెఱింగించి యికముందు వానికి వలయుసహాయ మొనర్ప వలసినది." అని దొరతనము వారు వ్రాసి పంపించిన పోలీసువారి యాజ్ఞాపత్రము.

సుందరరావా రెండును మఱలవాని కిచ్చి తాము చేసినపనియు, దాని పర్యవసానమును వాని కెఱింగించి "ఇంక మీకేమిగావలయునో గోరుడు. సహాయము బొనరింతుము" అని యనెను.

అ-ర—నేను మిమ్ములనిప్పుడు గోరునదేమియు లేదు. నేరము జరిగి చాలకాలమైనది. మీరు చెప్పినవిషయములు గూడ నాకంతగా నుపకరించునట్లు లేవు. తుదమొదలులేని యీవ్యవహారమున నెట్లు ప్రవేశింపవలయునో తెలియుటలేదు. అయినను నేనొకసారి కుందన లాలుతో మాట్లాడవలసియున్నది. ఒకమారు వచ్చెదరా?

సుంద—ఇప్పుడు నాల్గుగంటలు కావచ్చినది. అతడిట్టివేళ నింటియొద్దనుండడు. అతడు 'బుధజనమనోరంజని' అను నొక నాటక

సభ నేర్పాటుచేసి యున్నాము దానికితోడు తన బంధువులు దొంగబు
బొంబాయినుండి యీ మధ్యనే వచ్చి యాతని కంపెనీచూచి యానం
దించి యా పేరనే ఫిలుములదీయు నేర్పాటులు గూడ జేయించినారు.
ఆకారణమున గుండెలా లీక్ష్మవహారములలో బడి తన మొదటి వ్యవ
హారమును మానుకొని మొల్లకొండచ్చటనే యుండును.

అ. ర.—లాభనష్ట వ్యాపారమైన నేమి? ఫిలుముదీయు
నప్పుడు స్త్రీపాత్రములు స్త్రీ లేధరింతురా?

సుంద—ఆహా!

అ. ర.—నాన మక్కడకు బోకూడదా?

సుంద—అట్లనే బోవుదమారండు.

వెంటనే యిరువురును బజారుడేటి వెడలి గుమ్మము చెంతనున్న
నౌకరుచే తాము వచ్చినట్లు లోపలికి వార్త బంపించిరి. కొంత సేపటికి
కుంద లాలీవాలకువచ్చి యామిరువురను నమస్కరించెను. ఇందర
రావు వెంటనే కుంద లాలుకు రజాను స్నేహమును దెలిపి 'బంగ
మార్కెట్టికిరి' ... సుందరలాలు వారలకు నమస్కరించి తన
గృహము బడి బిలిపించి దానిపై వచ్చినాదరితో పస్కృతమున కరిగి
వారికి దగుమర్యాదచేసి, మిత్రులవలె సంభాషించిరి.

కుంద—సుందరరావుగారూ! మా మేనమామగారు గతించి
పదిమాసములైనది మీ పోలీసువారి సత్తువ లోకమునకు వెల్లడియైనది.
ఇంకిప్పుడు మీరుమాత్రమేమి చేయగలరు. నాతాము దాపి నా
కపకారము సల్పినవానిని బట్టి శిక్షించి ఋణము దీర్చుకొందమను ప్రాప్తము
వాడు లేకుండ నా పరమేశ్వరుడొసంగెను. ఇంకెవ్వరు యత్నించినను
వృథాయాసమేగాని ఫలితముండదు దొంగ.

రజా—విచారింపవలదు. ఎంత యాయాసమైనను మేమువడి
నీకోర్కె చెల్లించెదము. పాపమునకు దగు ప్రాయశ్చిత్తము జరిగితీరు
నని నమ్ముము. పాపాత్ముల శిక్షింపకుండ బరమేశ్వరుడెన్నటికిని

ఘమింకాఁడు. ఇదివఱకు మీ మేనమామగారికిని నాకును బెజవాడలో జాలపరిచయముగలదు. ఆతని మరణమునుగూర్చి నేను విచారించుచునే యున్నాను నేనాహంతకుని బట్టితీరెదను. సంగతులన్నియు సుందరరావుగారి వలన వినియే యున్నాను. అందుచే మిమ్మెన్నియో ప్రశ్నలు వేయవలసినపని లేదు. వేసినప్రశ్నలకు సమాధానమిండు. మీ మేనమామగారికి గ్రామములో విరోధులెవరైనఁ గలరా?

కుంద — లేరు. లేరు.

రజా — ఎంతమంచివాసికైనను నొకరిద్దఱు విరోధులుండకుండ నుండరు. పోనిండు. మీ మాటప్రకారము లేరేయనుకొందము. మీ మామగారు దినచర్యపుస్తకము వ్రాయుచుండెడివారు. ఆపుస్తక మొకసారి చూడనిచ్చెదరా?

కుంద — అందేమియుండును? గతించినవారి రహస్యము లేమైనయున్నచో నవిధముగాఁ బైటఁబెట్టుట మనకు భావ్యమా?

రజా — బయటికేలవచ్చును. సుందరరావుగారికిగూడ చూపింపను. నేను చూడక తప్పదు. రహస్యవిరోధు లెవరైన నుండవచ్చును. వారినిబట్టుకొనుట కా రహస్యములు మన మెఱుఁగక తప్పదు. అట్లు ఉంగకున్న మీ మామగారిని జంపినవారెట్లు తీర్పుకొనఁగలరు? మా యధికారబలము జూపింపకుండ నా దినచర్యపుస్తకము నాకొసంగుట మీకును — మాకును గూడ క్షేమము.

సుంద — మిత్రుఁడా! సందేహ మెందులకు? నాకాయూహయే తోచినది కాదుగాని తోచినచో నాఁడే యడిగి యుందును. దినచర్య పుస్తకము వారికిమ్ము.

కుందనలాల్ లేమియు మాట్లాడఁజాలక లోనికేగి పుస్తకము తెచ్చియిచ్చెను. రజా యాపుస్తకము చేతఁబట్టుకొని "అయ్యా! ఇది యంతయు సావకాశముగాఁ జూచి రేపువచ్చి మాట్లాడెద నిప్పటికి సెలవొసంగుఁ" డని సుందరరావుగారితో వెడలిపోయెను.

అబ్దులుబిజాకు నాఁటిరేయి మాధవలాలు వ్రాసిన దినచర్య పుస్తకమును మిగుల జాగరూకతతో జదివి, కావలసిన విషయము లన్నియు సేకరించుకొని నాఁటి రేయిగడపి మఱునాఁ డుదయమే సుందరంగావుగృహమునకేఁగి యాతనితో మాట్లాడి యచ్చటనుండి కుందనలాలు గృహమునకు వెడలి యాతనితో మాట్లాడవలసియున్న దని చెప్పి యాతని నొకచో గూర్చుండబెట్టి యిట్లు ప్రశ్నించెను.

రజా—లాలూ! ఈదినచర్యపుస్తక మీవెవ్వడైనఁ జూచితివా?

కుంద—అతిసరహస్యములతో నాకేమిపనియున్నది. వ్యవహార విషయములందు వ్రాయుదును. తక్కిన విషయములతో నాకు నిమిత్తము లేదు.

రజా—ఈందనుసమ్మకము దీనిని జూచినతరువాతనే గలిగినదా? అంతకుమున్నే కలిగినదా?

కుంద—మొదటినుండియు నాకానమ్మకము గలదు. కావునఁ నే నాపుస్తకము జూడలేదు.

రజా—నీకిట్టినమ్మకము గలుగుట కారణమైన నీవా పుస్తకము జూచియుండవలయును. లేదా మఱియొకఁడైన నీకు జెప్పియుండ వలయును.

కుంద—అల్లుగాను. నడవడికనుబట్టి గుణము గ్రహింపఁ బచ్చును అందున మామామ విషయమై నాకు తెలియదా? అంతియే గాని నే నాపుస్తకము జూడలేదు. చూచినచో జూచి నట్లే చెప్పుదును. లేదని యబద్ధమాడవలసిన యావశ్యకము నాకేమున్నది? అనవలసిన లాభమేమున్నది?

రజా—నీవు కుశాగ్రబుద్ధిగలవాఁడవు. మీ మామపోయిన తరువాత నీ పుస్తకమేవరికైనఁ జూపితివా?

కుంద—ఇది మఱియు బాగున్నది. మీకుసంబంధమున్నవాఁ డను నేను జూచుటకే నా కిష్టము లేనప్పుడు బరులకుఁ జూపింతునా?

ఉదాహరణము జరిగినమఱువాఁడే యిట్టివన్నియు గట్టగట్టి యినుపపెట్టె కడుగున నున్న యఱలోఁ బెట్టితిని. నేఁడు మీరు గోరుటచే బైకి దీసితిని.

రజా—సరే. నీ కిపుడు స్త్రీసంఘ మందు లేదను నమ్మకము నాకు గుదిరినది. నాకు పెట్టెలోని కోకలు పోయినవా? కాగితము లేమైనఁ బోయినవా?

కుంద—కాగితము లేమియు బోయినట్లు లేదు.

రజా—అట్లయినఁ బెట్టెలో "2ఖ" అను కాగితముల కట్ట నొకమారు దెమ్ము.

వెంటనే కుందనలాంగి లోనికరిగి పెట్టెతెరచి వెతకి వెతకి యీవలకువచ్చి "అయ్యా! అట్టి గుర్తుగల కాగితములకట్ట యేమియు లేదు" అని చెప్పెను.

రజా—బాగుగా చూచితివా? "2-ఖ" అని కట్టమీఁదనే వ్రాసి యుండును.

కుంద—చూచితిని. అట్టిదేమియు లేదు. సందియమున్న తమరు గూడ వచ్చి చూడుఁడు.

రజా—నేను వచ్చి చూచు టెందులకు? నీ వాక్యములయం దీమాత్రపు నమ్మకము లేదనుకొంటివా? ఐనను యింకొకమారు నిదానించి చూడుము.

కుంద—మీ యెదుటనే జూచెదను. రండు. రండు.

అని బలవంతముచేసి రజాను నినుపపెట్టెచెంతకు దోడ్కొని పోయి యచ్చట గూర్చుండఁబెట్టి యొక్కొక్క కాగితముల కట్టయే దీసి వానికి జూపుచుండెను. రజాకుగూడ మిగుల శ్రద్ధాభక్తులతో నొక్కొక్కకట్టనే విప్పి యం దున్న కాగితము లెల్లఁ బరీక్షించి మఱల యథాప్రకారముగఁ గట్టఁగట్టి యొకచో నుంచుచుండెను. ఇట్లుచూచు

యున్న సమయమున నాతఁడు నేదియో యొక కాగితముపై నాఁగుర్తు కనిపించినది. కుందనలాలు జూచుచుండ మిగుల చాకచక్యముతో నాగుర్తున్నంతవఱకు నా కాగితమును జింపి రహస్యముగా దనయంగీలోఁ భద్రపఱచి మఱల నాకట్టగట్టి దానిపై నేదియో గుర్తుంచుకొని యాకట్ట మిగిలిన కట్టలతోఁ గలిపివైచెను. కుందనలాలాకట్టలన్నియు బెట్టెలోఁ బెట్టి బీగమువైచె—

"అయ్యా! నే వెఱింగి యున్నంతవఱకు కట్టి కాగితమును సిం దూంది పోలేదు. పోయునచో బోలీసువారి కెఱిగింపకుండ నూరకుం దునా? ఏనను దెలియఁ గనుగుచుంటిని. 2-వ లాను కాగితముల కట్ట యొకటి యున్నటు లాదినచర్యపుస్తకములో మామామ వ్రాసియు న్నాడా?" అని కుందనలా లడిగెను.

"లేదు. లేదు. పెట్టెలోని కాగితము లన్నియుఁ జూచవలయు నని యిట్టి యుక్తిఁబన్నితిని. మాపి ఫునుని కోరినచో నీవు చూపింప వేమోయని యిట్లు సంకోచించితిని. క్షమింపుము. ఇంకొక సంగతి. మీ మామ నీకు వ్రాసి రిజిస్టరు చేయించిన విల్లు నా కొకసారి జూపెదవా? అట్లు చూపుటవలన నీకు లాభమేగాని నష్టము లేదు" అని రజాకనియెను.

"అట్లే యొసంగెదను. అందేమి నష్టమున్నది" అని కుందన లాలు లోనికరిగి యా కాగితము దెచ్చి యిచ్చెను.

రజా కా కాగితమును దనయంగీలో భద్రపఱచుకొని యా విషయములు గట్టిపెట్టి ఫీజునుకింపెనుగ గణించియు, నాటకముకంపె నీని గుఱించియు, దాని లాభనష్టములను గుఱించియు ముచ్చటించు మఱల వచ్చి మాట్లాడెదనని యాతని సమ్మతిగొని వెడలి పోవుచుం దనలోఁ దానిట్లు వితర్కించుకొనెను.

"నిజముగా బెట్టెలో నుండవలసిన యాకాగితములకట్ట యెవ్వరి చేతులలోనో బడిపోయియే యున్నది. ఎవ్వరో యనచేల? మాధవ

లాలుని జంపి, యా ద్రవ్యమును హరించినవాఁడే యా కాగితములకట్ట గూడ హరించి యుండును. పోయినసొమ్ముకంటె కాగితములకట్ట విలువయైన దని నా యభిప్రాయము. అట్టి కాగితములతో గుందనలాలునకుఁ దక్క తదితరులకుఁ బనిలేదనుట ముమ్మాటికిని నిశ్చయము. కుందనలాలే యా కాగితముల సంగతి నెట్లో గ్రహించి ఘోరమొనరింప సాహసించెనా? కుందలాలున కంతి ధైర్యమున్నదా? హాటకరాయి ప్రాణాంత గండము గలుగునట్లు సిసిమాలో నున్న వాఁడిట్టి ఘోర మొనరించి యుండును: అతనిపై ననుమానము లేకుండ నుండుటకై సిసిమాకు వెడలి—యీ కార్యమునకుఁ గొందఱిని నియమించియుండు నా కా వచ్చును. అట్టి సంకల్ప మున్నవాఁడు గావుననే మాధవలాలును జంపుటకుఁ గొందఱిని నియమించి చూచినదే చూచుటకు రెండుమారులును సిసిమాకుఁ బోయెను.

అట్లనిమాత్ర మెట్లనుకొనవచ్చును. కుందనలాలానమయమున కక్కడ లేకుండఁ బోయినచో నాతనిచే ప్రేరేపింపఁబడి మాధవలాలును జంపినవాఁ డూరక రిక్తహస్తుఁడై పెట్టెయందుంచిన ద్రవ్యమును విడిచి స్వల్పద్రవ్యముతోఁ బోవునా? రొక్కము హరించినవాఁడు నోట్లను మాత్రము హరింపఁజాలఁడా? హరించినచో గుందనలాలు మాత్రము వాని నేమిచేయఁగలఁడు? పోయినసొమ్మునకై వానితోఁ దగవు లాడినచోఁ దనగుట్టు వెల్లడియగు ననుభయము వానిని కుదయింపదా? ఈకారణముచే గుందనలాలు భయము వానికి లేదు. కావున నోట్లు గూడ హరించియే యుండును. కావున—ఇప్పుడా నోట్లు పోలేదు గావున నిది కుందనలాలుచే ప్రేరేపింపఁబడినవాని కృత్యము గాదని తేలుచున్నది. అదియును గాక యట్టి దుర్మార్గ మొరులచే జేయించిన నీరహస్య మెప్పటికైన వెల్లడియగు ననుసంశయము వానికి కుదయింప కుండునా? అట్లుదయించినవాఁ డిట్టి ఘోరకార్యమున కొరుల నియ

మించుచున్నాను. ఈ యనుమానము కనుక నిర్దోష్యమాలతిని స్త్రీహంతకురాలని మాత్రము గాదు.

పోనీ ఏ సంబంధము లేని చోరులచే నీహత్య జరుగబడి యుండునా? అట్లైన నింటిలో నున్న మాధవలాలును జంపి ధనము తస్కరించుకొని పోవుదురు గాని పెట్టెలోని యుంచబడి యున్న 2 వ కాగితములకట్ట మాత్రము దీసికొనిపోవుదురు? వానికి ధనముతోనే గాని యీకాగితములకట్టలతో నేమిపని యున్నది? తాకట్టువస్తువులు విడచి, నోట్లకట్ట విడచి, స్వల్పరొక్కముతో, దనకెగత్యము లేని కాగితముల కట్టతో నిజమైన చోరుడెవ్వటికేని నిష్క్రమించునా? అట్లెవ్వటికిని వెడలడు. కావున నిది చోరకృత్యము గాదు.

అట్లయిన గుండనలాలే స్వయముగా నీహత్య చేసియుండునా? కుందనలాలు మాత్ర మెట్టిహత్య జేసియుండును? ఇనుపపెట్టెలోనుండి పోయిన కాగితములకట్ట యొకటియే యాతనిపై ననుమానము గలిగించుచున్నదిగాని వేఱొక్క యాధారమును గాన్పించుటలేదు. నిజముగా నాతఁ డీకాగితములకట్ట విషయమై యసత్యమాడుచుండెననియే నా యభిప్రాయము. అట్లేగాదని యీకాగితములకట్ట పోయి నట్లాతఁడు పోలీసువారికి తెలుపఁజేయవలసినదే గదా? దినచర్యపుస్తకములోని విషయములనుబట్టిచూడ నాకాగితములు గుందనలాలునకుఁ దక్క తదితరుల కవి నిరుపయోగములు. కావున గుందనలాలే యాకాగితములనపహరించి యుండవలయును. కాని యాతఁ డీకాగితము లెప్పుడపహరించి యుండును? మాధవలాలు చనిపోయిన పిమ్మట—కుందనలాలు సర్వస్వతంత్రుఁడై పోయిన పిమ్మట—ఈదొంగతన మెందులకు? మాధవలాలు జీవించియుండగనే కుందనలాలాకాగితములు హరించి యుండవలయును. అట్లేయైన పోయిన కాగితములు మాధవలాలు మరల వ్రాయలేడా? అసలా నీకాగితములకట్ట దొంతులతో లేఖ

రించి—మరల వ్రాయునట్టి సమయము గలిగినవాఁడనే కుందన
లాలు మాటాడకుండ మాధవలాలును జంపియుండవలయును. అట్లే
యైన నితఁడు పెట్టెలో మిగిలిన కాగితములపై నెత్తురుమరక లెట్లువచ్చె
నవి? అనఁగా మాధవలాలును జంపినపిమ్మట నీయినుపపెట్టె సవరించి
యుండును. ఆ తరువాత నే కాగితములకట్ట హరింపఁబడియున్నచో
మాధవలాలు గతించిన పిమ్మట యినుపపెట్టె సవరింపఁబడినదనుటకు లేదు.
అట్లా కాగితములగట్టనే యినుపపెట్టె సవరించుటచేతనే వాని బొటన
వ్రేలినున్న రక్తపుడాగు కాగితముపైఁ బడినది. ఇట్టి డీబొటనవ్రేలిగుర్తు
నాధారముగా గొని యీపెట్టె సవరించినవాని కెవ్వనినో కనిపెట్టవల
యును. అప్పుడు దొరకినవాఁ డీవాక్యములో పాల్గొనియుండుననుట కెట్టి
యభ్యంతరమును లేదుగదా? ఒకఁడు దొరకెనేని మిగిలినవా రాముని
ఋణమునకు కట్టుబడుదురు. కాని యీబొటనవ్రేలి గుర్తునుబట్టి మను
జుఁడెవ్వఁడో కనిపెట్టుటయే కష్టము. కాని యీబొటనవ్రేలి గుర్తులను
దీసికొనుటయే మిగుల గర్భరము. ఎవని గుర్తులని తీసికొనఁగలము.
ప్రస్తుతము కుందనలాలునుండి, వాని ప్రియమిత్రుఁ డెవ్వఁడో వాని
నుండి, నాగన్న కొంతరావులనుండి యీ బొటనవ్రేలి ముద్రలను
దీసికొని పరీక్షింపవలయును. కాని యీగుర్తులను దీసికొనుటయే
మిగుల దుర్ఘటము. అట్లుదీసికొనుట కేదేని గొప్పయుక్తి పన్నవలయు
ను. అట్లేదియేని యుక్తి పన్ని కార్యమును సాధించువఱకీరహస్య
మును బయటకు పోనీయరాదు. నాగన్న కొంతరావులనుండి యీ
గుర్తులను దీసికొనుట మిగుల సులభము. వారిప్పుడు నిర్బంధింపఁబడి
యున్నారు గావున సుందరరావుగారిద్వారా వారిబొటనవ్రేలిముద్ర
లను నిమిషములో సంపాదింపవచ్చును. కాని కుందనలాలునుండియు,
వాని యనుచరులనుండియు నట్టిగుర్తులను దీసికొనుటయే మిగుల
దుర్ఘటము. దుర్ఘటకార్యము గావున విశేషప్రయత్నము నొనర్చి జయ
మందవలయును.

ఇంతకును నేననుకొనినటుల వారి వారి బొటనవ్రేలి ముద్రలను దీసికొని తనవ్రాత తనవ్రాత నాగుర్తులను, ఇనుపపెట్టిలోనుండి కుందనలాలు జూడకుండ నేను సంపాదించిన బొటనవ్రేలి ముద్రలకు సంబంధమేమైన నున్నదో? ఉండదో! ఉండకున్న వృథాయాసమే గాని ఫలిత మావంతయు నుండదు. మరల పునఃప్రయత్నము మొదలిడవలయును. ఈలోపున నవిషయము నల్లరియై వారి కార్యసాధనము కాటంకము రావచ్చును.

అట్లెట్టి యోగాట నైనను రానుండదు. జూచుకొనుట, సిబొటన ముద్రలను, కిం దగ్గరపు పుస్తకములో కుందనలాలు చనిపోయిన వానికి వ్రాసిన కాగితములను, పోయిన కాగితములు కన్నియు సంపాదింపవలయును. అట్లు సంపాదింపఁ గలిగితినేని కార్యసానుకూలమైనట్లే. తను వాతగాని హంతకునిజూచు లంచియుట కవకాశము లేదు. ఈపని అత్యంత శీఘ్రముగా సాధించి నాతిలంబనవు దింపుకొనవలయును" ఇట్లనుకొని రజాకు తనబసకుఁ బోయెను.

నాల్గవ ప్రకరణము

వి శ్వా స రా వు

మఱునాఁడు నాలుఁగు గంటలవేళ సుందరాకారుండగు నొక పురుషుఁ డెద్దుబండిపై "బుధఘనోరంజని" నాటకపు కంపెనీ చెంతకు వచ్చి యటనిగ ద్వారపాలకున కేదియో కాగితమిచ్చి లోనికిఁ బంపెను. భటుఁడును కొంతసేపటికి కవలకు వచ్చి ద్వారము చెంతనున్న వానిని "లోనికి దయచేయుఁడు" అని దోడ్కొనిపోయి కుందనలాలున్న స్థలంబున విడచి భటుఁ డావలకుఁ బోయెను.

ఇట్లు వచ్చిన వానిని కుందనలాలు బాగుగా గమనించి చూచి "దయచేయుఁడు విశ్వాసరావుగారూ!" అని యొక యాసనమును జూపి యాతఁడు కూర్చున్న పిమ్మట వారిరువురు నిట్లు మాట్లాడుకొనిరి.

కుంద—తమ నివాసస్థలము కాకినాడయేనా?

విశ్వా—ప్రస్తుతము కాకినాడయే.

కుంద—కస్తూరిమోహనలాలునకును మీకును స్నేహమెట్లు కలిగినది?

విశ్వా—వారికిని మాకును జాలవ్యవహారము లున్నవి. వారికి నేక బేరములు దీసికొనివచ్చుచుందును. ఆకారణముననే వారన్వంతమున కైనను వడ్డీ లేకుండ నోటుపై బదులిచ్చుచుందురు. మాకిరువురి కంతనమ్మకముగా వ్యవహారము జరిగిపోవుచున్నది.

కుంద—అట్లయిన మీరు భాగ్యవంతులనుమాట. ఇట్టివారు నాయొద్ద జరుగునట్టి [illegible] పని యేమి వచ్చినది?

విశ్వా—నేను భాగ్యవంతుఁడనుగాను. వ్యవహారపొందిక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ప్రకంపనిద్దయినవో నే [illegible] యుయిచ్చి [illegible] ఫీనును [illegible] నే జెప్పుచుండగా గస్తూరి మోహన లాలుగారి చెంతనుండి మీకు త్తరము దెచ్చితిని. మీరాంధ్రదేశమున కెనలేని యశోలక్ష్మినిగాంచిరి. చాలమంది యుపకారము లొనర్చు

చుండిరి. అట్టిమీారు నా యభిలాషను దీర్చి నన్ను నాగ్రహింపగలందులకు గోరుచున్నాను.

కుంద — మీారేయే పాత్ర లభినయింపఁగలరు ?

విశ్వా — రాజు మొదలు పరిచారకునివఱకు కన్ని పాత్రములును ధరింపఁగలను గాని స్త్రీపాత్రము లభినయింపలేను. నాశక్తి వంచన లేకుండ మీారిచ్చిన పాత్రలో బని చేసి ప్రజల మెప్పొందు నట్లు చేయఁగలను.

కుంద — ఇదివఱ కేయే పాత్రలధరించితిరి ?

విశ్వా — సత్యవంతుఁడు, పురూరవుఁడు, విశ్వామిత్రుఁడు, శివపాలుఁడు, యుగంధరుఁడు, బృహదశ్వుఁడు మున్నగు పాత్రలు ధరించితిని.

కుంద — మంచిది. మేము తెలుగు నాటకములాడెదము. నూతనముగా రెండు మూడు దృశ్యనాటకములను నాంధ్రమున రచియించుచుండ ఫిలుములెత్తెదము. ప్రస్తుతము స్వదేశ సంస్థవారు ఫిలుములు దీయుట కేర్పాటులు చేయుచున్నది. ఒక నెలదినములలో ప్రారంభించెదము. అందు ప్రధానమైన పాత్ర లభినయించినచో సంతోషకరము. అప్పుడు మీా శక్తి సామర్థ్యములను గాంచి సకల ఫిలుములలో నొక ముఖ్యపాత్ర నొసంగెదను. మీాకు నెలకెంత జీతము కావలయును ?

విశ్వా — తమరు నెల కెన్ని నాటకములు ప్రదర్శించెదరు ?

కుంద — ఇప్పుడు రెండుమూడు ప్రదర్శించుచున్నాము. పై నెలనుండి నాలుగు ప్రదర్శింపవలయునని యున్నది. దానికి దగు నేర్పాటులన్నియు జేసితిమి.

విశ్వా — సంతోషము. ఇంతకింపెని స్థాపించినప్పుడు నెలకు నాలుగునాటకములైన ప్రదర్శింపకున్న నష్టమువచ్చును. నా సామర్థ్యమును జూచియే జీతమేర్పాటుచేయ వచ్చును.

ఇంతలో వీరరాఘవరా వరుదెంచి కుందనలాలును గాంచి:—

"మిత్రమా! మొన్న మనము ప్రదర్శించిన "రుక్మిణీకల్యాణము" మరల ప్రదర్శింపవలయునని ప్రజలు గోరుచున్నారు. రేపుగాని, యెల్లుండిగాని ప్రదర్శింతమా?" అని యడిగెను.

కుందనలాలా వాక్యములు విని...

"విశ్వాసరావుగారూ! రుక్మిణీకల్యాణములో మీ కేపాత్ర నుండవచ్చునా?" అని ప్రశ్నించెను.

"చిత్తము. శిశుపాలు నభినయించుచున్నాను." అని విశ్వాసరావు పలికెను.

"ఏం రాఘవా! అట్లయిన రేపు రుక్మిణీకల్యాణము ప్రదర్శింపబడునని ప్రకటనజేయుము. అందు శిశుపాలునిపాత్ర సంగీతనాట్యాభినయములు మిగుల ప్రసిద్ధికెక్కి యనేకబంగారుపతకములు బడసిన విశ్వాసరావుగారు ప్రదర్శింతురని ప్ర[illegible]పుము మరియు రేపు నాటకము గావున నేడు నాటకమునకు రిహార్సలునకు పాత్రధారులను సిద్ధముగా నుండుమనుము." అని కుందనలాల బలికెను.

విశ్వా—అయ్యా! నేనొకసారి నా పాత్రము చూచుకొనవలయును. నాటక మొకమారు యిప్పించుడు.

కుంద—వీరరాఘవా! నీ వొక నాటక మిమ్ము. తరువాత నే జెప్పిన యేర్పాటులు చేయుము పొమ్ము.

వెంటనే వీరరాఘవరావు రుక్మిణీకల్యాణమును దెచ్చి విశ్వాసరావున కొసంగి వెడలిపోయెను.

కుంద—విశ్వాసరావుగారూ! నాటకమైన తరువాత జీత మేర్పాటుజేసికొని [illegible] వ్రాసికొందము. మీరింతవరకు "సుబ్బరామయ్య హోటలులో" భోజనాదికములు నిర్వర్తించుకొనుడు.

అని యొకనిబిలచి నౌకరు చేతికిచ్చి విశ్వాసరావుగారిని సుబ్బరామయ్యహోటలులో ప్రవేశపెట్టుమని యాజ్ఞాపించెను. విశ్వాసరా వాతనితో వెడలెను.

నాఁటి రాత్రి నాటకము ప్రదర్శింపఁబడినది. అందుఁ గే-
వలము శిశుపాలునిపాత్ర ధరించినవిశ్వాసరా వభినయమును గుఱించి-
యు, రాగజ్ఞానమును గుఱించియు ప్రేక్షకులెల్ల పొగడిరి. నాటక
సంఘాధికారియగు కుందనలాలు కూడ మెచ్చుకొనెను. సుఖువాఁ-
డాతనిగాంచి "మూఁడు సంవత్సరములు విడువకుండనుండెడు పద్ధతి
మీఁద నెలకేఁబదిరూపాయి లిచ్చుటకును, మూఁడువందలు అడ్వాన్సు
గా నిచ్చుటకును, నెలకు బదిరూపాయీలు జీతమునుండి యడ్వాన్సు
దీరువఱకు దీర్చుకొంటకును, కుందనలాలునకుఁ గోపమువచ్చి పొమ్మని
నచో నప్పటికి నిల్చియున్న యడ్వాన్సు వదలుకొనుటకును, విశ్వాస
రావునకుఁ గోపమువచ్చి వెడలిపోఁదలఁచినచో నిల్చియున్న యడ్వా
న్సునకు రెట్టింపు నిచ్చిపోవుటకును షరతులు నిర్ణయించుకొని యొకరి
కొకరు బాండులు వ్రాసికొని సంతకములు చేసి రిజిష్టరు చేయించు
కొనిరి. వెంటనే "కాకినాడ వెడలి ఱేపుదయమునకు వచ్చెద" నని
కుందనలాలుచెంత విశ్వాసరావు సెలవుదీసికొని వెడలిపోయెను.

నాఁటి మధ్యాహ్నమే రజాకు సుబ్బరామయ్య హోటలునకు
ఫలహారమునకై వచ్చెను. ఆసమయముననే కుందనలాలు, వీరరాఘవ
రావుతో సుబ్బరామయ్య హోటలునకు వచ్చెను. రజాకు వారిని బలుక
రించెను. వారును చిఱునవ్వుతో రజాకును బలుకరించి "కార్యమెంత
వఱకైన" దని ప్రశ్నించిరి.

"నాటకమీఁద నను మెచ్చుకొనుచున్నారు. ఒకవిధముగా ప్రశం-
సించుచున్నారు. ఒకపత్రికను విశేషాలలో దొంగతనముచేసినవారి చెంత
... కుందనలాలుచెంతనున్నదియుఁ గూడ బహుమానముగా దీని
కొఱకే ... శిశుపాలునిపాత్ర గాదయి ...?" రజాకనెను.

"కాఁబట్టియే నాకు ప్రేమకుదిరినది. ...
వానినే ... బట్టి యొసఁగిరేని వేయిరూపాయీ లిచ్చెదను." అని
కుందనలా లనెను.

“ఆ శ్లోకము అనుకొనినదానికంటె విశేషముగా లభించు నప్పు డంతకంటె విశేషముగా బ్రయత్నించి జయము గాంచెద” నని రంగా కనియెను.

ఫలహారము లొనర్చుచునే యిట్లు మాట్లాడుకొనుచుండిరి. రజా కేమియో వీరరాఘవరావు వైపు జూచి మాట్లాడుచు ఫలహారము మీఁదికి జేయి పోనిచ్చెను. ఆచేయి సరిగా ఫలహారముపైబడక బల్లపై బడినది. అందుచే రజాకు ఫలహారములవైపు జూచెను. అప్పు డా కాగితముపై:—

వ విల్లు వ్రాసితివి. ను

అనువాక్యము సంపూర్తిగా గాన్పించెను తలగాలున నాయుఫల హారమును బల్లపై గ్రమ్మరించి యాకాగితము తీసి చూచెను. అది యొక పెద్దకాగితముపై చదరముగా వ్రాయబడిన కాగితపుపీలిక. అం దిట్లున్నది.

ములు విజృంభించుటచే
ష్టరు చేయించి ని
నవిల్లు వ్రాసితివి ను
ద్ధులు చెప్పి మీ మానసము
చంచలము గనిపెట్టి యు
సరిగ్గా మార్గమునకు
లురద్దు కొక్రొంచవ
యుంచి వేసెదను.

ఈ వాక్యములతో యున్నది. సంగతే ఫలహారమును మాని ఫలహారములోని బల్లపై నొకరికొకరు చెప్పుచున్న కాగితము ముక్కలుగా పరిశీలించి చూచెను. ఎన్నిమారులు మరుగ వైచినను దానఁ జూచిన కాగితపుముక్కకు సంబంధమున్న కాగితపుముక్క మాత్రము గాన్పిం

వచ్చెను. తెచ్చిపెట్టిన కాగితములదబ్బా చెంత కరిగి యందున్న కాగితము లన్నియు దీసి పేంచు మనోవని కూడ పరీక్షించెను. అందు కూడ వాతని కా కాగితపుచీలిక కాన్పించలేదు. వెంటనే చేతులు గడుగుకొని ఫలహారములు తినుచున్న వారిచెంతకరిగి వారి వారి చెంతనున్న కాగితములను గాంచెను.

రాముకు సాయుచున్న కని యేమియూ తెలిసియు, వారిదానికి గావలసిన కాగిత మేమియూ యుండియు వెల్లకును వాశ్చర్యముతో జూచుచుండిరే గాని యెవ్వరును ఫలాహారము జేయుటలేదు. తిరిగి తిరిగి యిన్నియు జూచి పిరి రాఘవరావున కొసంగిన ఫలాహారమును గాంచి యందొక కాగితపుచీలిక యుంట జూచి పటాలున దానిని దీసెను. వెంటనే తన బల్లలచె తెరుచిప్పి యాముక్క తనచెంతనున్న ముక్కతో గలిపి చూచెను. సరిగా సరిపోయెను. నా ప్రయత్నము సాఫల్యమాయెనని యెంతయో సంతసించి యిట్టా కాముక్క చూచెను. ఇందిట్లున్నది.

నా మేనల్లుని దగ్గిర
నిదివఱకు వ్రాసిరి
ల్లురద్దుచేసి రెం
డలవానికి బు
లువఱకు నాని
ప్పటికిని వాడు
గానిచో మొదటివి
విల్లు రిజిష్టరుచే

అతఁ డెంతయో సంతోషించెను. అప్రయత్నముగా వాతని కార్యభారము చాలవఱకు తగ్గిపోయినట్లున్నది. రెండును గలిపి చూచెను. అది యిట్లున్నది.

సామేవల్లుని దుర్గుణములు విజృంభించుటచే
నిదివఱకు వ్రాసి రిజిష్టరుచేయించిన వి
ల్లురద్దుచేసి రెండవ విల్లు వ్రాసితిని. మ
ఱల వానికి బుద్ధులు చెప్పి మూఁడు మాసము
లు వఱకు వాని నడతను గనిపెట్టి యు
న్నటికిని వాఁడు సరియైన మార్గమునకు
రానిచో మొదటివిల్లు రద్దుజేసి రెండవ
విల్లు రిజిష్టరు చేయించి వేసెదను.

ఇట్లున్న నాకీలేఖలలోని యర్థమును గ్రహించి నా కేమియు తో
యాలోచించి యాహారోటలు యజమానుఁడగు సుబ్బరామయ్యను
బిల్చి తినుబండారములు పొట్లము గట్టుటకై తెచ్చిన కాగితముల
కట్టజూపి "యివి యెచ్చట కొంటివి" అని ప్రశ్నించెను.

"చిత్తుకాగితము లమ్మువారివద్ద కొని యున్నాము. మాకు
తెగని ఏనాఁడు కొన్నవి ఆనాఁడే ఖర్చుపెట్టుచున్నాము నిలవతరబడిని
సిలువయుండును. అందుచే నిది యెవరగ్గర కొన్నానో నాకు
జ్ఞాపకము లేదు." అని సుబ్బరామయ్య యనెను.

ఇంకేమి చేయవలయునో గమనింప కేమియు బోధపడ లేదు.
ఈచిత్తుకాగితము లెట్లువచ్చెననియు, అట్లువచ్చుటకు కవకాశము కల్పిం
చినవారే యీ హత్యలో ముఖ్యముగా పాల్గొనియుండవలెననియు నా
తనికొక దృఢమైన నమ్మకము కుదయించినది.

సుబ్బరామయ్య నింకేమియు ప్రశ్నింపక యే తన ఫలహారమును
ముగించుకొని యాతని కీయవలసిన రొక్కమిచ్చి వెడలిపోవుచు నిట్ల
నుకొనియెను.

"జరుగుట కవకాశములేని చిత్రమొక టిపుడు జరిగినది. ఈకా
గితము నిశ్చయముగా మాధవలాలు దినచర్య పుస్తకములలో నుండి

పోయినదే పెట్టెలోనుండి పోయిన కాగితములు కట్టతో బాటే కాగిత
ముగూడ పోయిన దనుమాటయే. అనఁగా నా కట్ట దొంగిలినవారే
యీకాగిత మూదినచర్య పుస్తకమునుండి దొంగిలి యుండవలయును.
అట్లు తస్కరించినవారికి కాగితమేమైన నుపకరింపవలయునుగదా?
ఇందలి యంశములనుబట్టి యీకాగితమొక్క కుందనలాలునకుఁ దక్క
తదన్యులకిది యొంతమాత్రము నుపయోగింపఁ బడదనుట కిందలి వ్రాత
యే ప్రబలసాక్ష్య మిచ్చుచున్నది ఈకాగితములోని విషయములకు
సంబంధించియే యీకాగితముల కట్టయుండవలయును. అనఁగా మా
ధనలాలు వ్రాసిన రెండవ విల్లు. ఇప్పుడీపోయిన కట్టయందలి 2 వ.
అను సాంకేత మర్థమైనది. 2. వ విల్లునకు సంబంధించిన కాగితముల
కట్ట యనియున్నమాట. కుందనలాలుకొఱకుఁ బుట్టఁబడిన యీ 2 వ
విల్లునూ, దానికి సంబంధించిన కాగితములున్నూ సుశీలావతి దిన
చర్యపుస్తకములో సరిగా నానాటి కాగిత మాయందలి యున్నట్లుగ
తయున్నట్లు బాయి యుండుటచే నీహత్యాపరాధికుడు కుందనలాలే యని
తోచుచున్నది.

కుందనలాలే హత్యాపరాధికుఁడైనచో సీ [illegible]
ప్రత్తగా శాంతమైన [illegible]
[illegible]
యీకాగితములు దినచర్య పుస్తకము [illegible]
"సరే. బహుమానమునకుం గామేశ్వరరావుగారును మీరును బూటకాపులుగా నుండుమనుచున్నారు. గావున నాకింకా విషయమై సందియము లేదు. సొమ్ము ముట్టినట్లే భావించెదను. రహస్యమును మాత్రము వెల్లడింపకుండు. నామాటలను సావధానముగా వినుడు. నేను రెండుదినముల క్రిందట నా బంధువులయింటికి వెళ్లితిని. వారును మేమును గలిసి భగవంతరావుగారియింటికి వెళ్లితిమి. వారి యాడుం జాంద్రికకును నా బంధువులకును స్నేహముగలదు. స్నేహితులయింటికి వెడలుచున్నను గూడ నా బంధువ్రాలు దోడ్కొనిపోయినది."

"భగవంతురావుగారి యిల్లెక్కడ ?" అని సుందరరా వడిగెను.

"సుబ్బరామయ్య కాఫీహోటలు ప్రక్కనున్న యిల్లు" అని జవాబుచెప్పి సీతమ్మ మరల జెప్పందొడంగెను.

"మేమచ్చటనుండి తిరిగి వచ్చునప్పుడొక మాయవేషమునను న్న నానీకన్న గాన్పించెను. ఎట్టివేషాంతరమున నున్నను నే నాతని బోల్చుకొనగలను. అతఁ డింత ధైర్యముతో నీ పల్లె గ్రామములో తిరుగుట కేమికారణమో యనుసంశయము గలిగి యాతని రహస్యము దెలిసికొనవలయునను కుతూహలముతో నాబంధువురాలియొద్ద సెలవు గైకొని రహస్యముగా నాతని వెన్నాడితిని. అతఁడును దన బసకరిగెను. అచ్చట మాసనేవములతో నాతి హితులను గోవించుచును,

సుబ్బయ్యయు నుండిరి. వారేమేమియో మాట్లాడుకొనిరి గాని నా
కేమియుఁ దెలియలేదు. అతనిని మీరెల్ల రెఱుంగుదురు. నిత్యమును
మీరాతనితో మాట్లాడుచుండిరి. అతని మాయావర్తనమును గనిపెట్టఁ
జాలకుండిరి. అతనిని బంధించినచో మీయాయాసమంతయు సఫల
మగును. అతని మారువేషమెట్టిదియో మీ కెఱింగింపవలయుననియే
యీ కామేశ్వరరావుగారిచే మీకు వార్తఁబంపితిని. ఇప్పుడు మిమ్ముఁ
జూచుటచే నాకు జ్ఞప్తికివచ్చినది. ఆవాఁడు మీరుగూడ నాతనితో
మాట్లాడితిరి. నా సంశయనివృత్తి నొనర్చుకొనుటకై నాఁటిరేయి
ఆ చోటికి వెడలి యాతఁడొక్కఁడును నుండఁగా బలుకరించి కొంత
ద్రవ్యము గావలయునని కోరితిని. ఇచ్చెదనని యాతఁడు వాగ్దత్త
మిచ్చెను. నాకింతమాత్రమున సంశయము లేదు. అతఁడే పాతూరి
ప్రసన్న. అతఁడే వీరేంద్రకేసరి. అతఁడే యీ కథానాయకుఁడు.
అతని యిప్పటి పేరు కూడ వింటిరి అతని యిప్పటి పేరు "అబ్దుల్ రజాకు" మీరాతనిని బంధింపుఁడు. అతని కుడిభుజముమీఁద
యాతని పేరే పచ్చబొట్టు పొడిపించుకొని యున్నాఁడు. అదియే మీకు
ప్రబలమైన సాక్ష్యము. పొండు. అతనిని బట్టుకొని బంధింపుఁడు. నా
వలన నీరహస్యము మీకెఱింగితినని మాత్ర మెన్నఁడును వెల్లడి
సేయకుఁడు. అతఁడు వినెనేని నన్ను జంపివేయును. ఆ రహస్యమును
గాపాడుటయు నితని నిర్బంధమున నే బంధించుటయు మీవంతు" అని
సీతమ్మ యూరకొనెను.

ఈవాక్యములు విని సుందరరావు, కామేశ్వరరావు లాశ్చర్య
పడిపోయిరి. వారి యాశ్చర్యమునకు మేరయే లేకుండెను. అట్లాశ్చ
ర్యాంబుధి నొకక్షణము మునకవైచి పైకితేలి "సీతమ్మా! మఱల నొకటి
రెండు గంటలలో వచ్చి నిన్నుఁ గలసికొనెదము" అని వారిరువురును
వెడలిపోయిరి. వారిరువురును వెంటనే పోలీసుస్టేషనునకరిగి కొందఱు

పోలీసువారిని వెంటఁబెట్టుకొని యిద్దరు రజాకు బసకరిగిరి. రజా కచ్చట లేఁడు. అచ్చటనున్న వానినౌకరును గాంచి "మీ యజమాని యెచ్చట?" అని యడిగిరి. "నాటకపుశాలలోనున్న కుందనలాలుతో మాట్లాడుట కరిగిరి." అని యాతఁడు చెప్పగనే ముందువెనుక లరయకుండ వీరెల్ల నాటకపుశాలకుఁ బరుగెత్తిరి. వీరివెనుకనే చాటుచాటుగా వీరి నౌకరును వెడలెను.

చదువరీ! సుందరరావు, కామేశ్వరరావుగార్లు పోలీసువారితో నిట్టెదుట కేతెంచుట కేమికారణమో మనకు దెలిసినదిగావున నింక కథలోనికి బోవుదము.

వచ్చిన పోలీసువారిని గాంచి రజాకు కుందనలాలు లిద్దరును నిర్ఘాంతపోయిరని చెప్పితిమి. పిలువకుండ పోలీసువారెందులకు వచ్చిరాయని రజాకును—తన్ను బంధించుటకే పోలీసువారిచ్చటికే యరుదెంచిరాయని కుందనలాలును నిర్ఘాంతపోయిరి. ఒక్క నిముస మట్లు తెచ్చవడి వెంటనే ముఖలక్షణములను మార్చుకొని రజా కిట్లనియెను.

"సుందరరావుగారూ! నా శ్రమంతయు ఫలోన్ముఖమునకు వచ్చినది. సరిగా నామనసు గనిపెట్టినట్లు సమయమునకు పోలీసువారితో వచ్చి నాకుపకార మొనరించిరి. మెల్లమెల్లఁగా నీతని మాటలలో దింపి పోలీసుస్టేషనువఱకును దోడ్కొనిపోయి యచ్చట బంధింపవలయునని యనుకొంటిని. నాకంత ప్రయాసము లేకుండ మంచికని జరిగినది. వెంటనే యీ కుందనలాలును బంధింపుఁడు. ఈతఁడే హంతకుఁడు. వీని మిత్రుండగు వీరరాఘవరావే యీతని యనుచరుఁడు. విశేష ప్రయత్నము మీఁదఁ గనిపెట్టితిని. విచారణసమయమునకు సాక్ష్యమంతయు సిద్ధము జేసెదను. ముందీయిరువురిను బంధింపుఁడు" అని రజా కనియెను.

"హుషార్" అని సుందరరావు గేక వైచెను. వెంటనే యిదివఱకు కూడబలుకుకొనిన విధముగా పోలీసుభటులు లోక్-మాఖుగా

రజాకుపైఁబడి యాతనిని బలవంతముగా బంధించివైచిరి. రజాకు తెల్ల బోయెను. కుందనలాలమితానంద భరితుఁ డయ్యెను.

"రజాకూ! నీవు మాయావేషధారివగు వీరేంద్రకేసరి వని యెఱిఁగితిని. వీరేంద్రకేసరియే పాతూరి వీరన్న యని లోకమెఱుంగును. ఇంక నీయాటలు సాగఁగావు. నీవు విచిత్రవర్తనుఁడవు. ఒకవైపున వీరేంద్రకేసరిగ—రెండవవైపున రజాకుగ—మూఁడవవైపున విశ్వాస రావుగ—పాత్రాభినయ మొనరించుచు కనఁబడినవారి కండ్లలో గారముఁ గొట్టితివి. ఏపాప మెఱుంగని కుందనలాలుపై కీహత్యాపరాధము నెట్టివైచి సుఖింపఁదలచితివా? నిన్ను బంధించుటకు దొర తనమువారివలన నుత్తర్వు బడసితిమి. కలెక్టరుగారికిఁ బ్రాణాపాయము రాకుండఁ గాపాడితినని గర్వింపకుము. నిన్నా కలెక్టరుగారు గూడ నిఁక రక్షింపలేరు. నడువుము. కారాగారమునకు నడువుము. నీవలన నష్టముఁ బొందినవా రొకరిద్దఱేగాని లాభముఁ బొందనివా రీగ్రామములో లేరు. కాని వారెవ్వరును నిన్ను రక్షింపలేరు. నీవు వీరేంద్రకేసరివి గావని వాదించుటకు నీకధికారము లేదు. నీభుజముపై బచ్చబొట్టుతో బొడిపించుకొనిన నీ నామము సాక్ష్యము. ఇఁక కారాగారమునకు నడువుము." అని సుందరరావనియెను.

అయ్యా! మీరు చెప్పినదంతయు యథార్థము. ఇంకొక గంట లో నాయంతట నేనే వెల్లడిగావలయు ననుకొంటిని. ఇంతలో మీరే నన్ను వెల్లడించితిరి. నాకెంతమాత్రమును భయములేదు. మాధవ లాలును నేను గొట్టితినన్న నేరముగాక నాపై నట్టినేరమును లేదు. దానికి దొరతనమువారివలన క్షమాపణను బొందితిని. దొరగారు స్వయముగా నాకపరాధకశాఖలో నుద్యోగమిచ్చిరి. ఇదిగో నాయధి కారము దెలియఁజేయు బిళ్ళయును నధికారపత్రమును. వెనుక మీరు రజాకుపేరుతో నున్నవి జూపించితిని నానిజమైన పేరిప్పుడు వెల్లడి

మైనది గావున గావున నవి పనికిరావు. ఇదిగో దీనిపైనున్న పేర్లుగాం చూడుము "వీరేంద్రకేసరి అను పాతూరి వీరన్న" అని యున్నది. ఈపేరు లుగలవానిని బంధించుటకు మీకధికారమేమి? వెరొకటి యాధారములిప్పుడు పనికిరావు. నాకీయధికారము వచ్చినపిమ్మట బుట్టినపత్రమేదైన నున్నచో జూపి నన్ను బంధింపుడు. ఉన్నదా? అట్టి యధికారపత్రమేదైన మీచెంత నున్నదా? ఉన్నచో సందేహింపకుండ జూపుడు. లేనిచో నా సంకెలలు పడదీసి నన్ను తమూరణాము వేయుడు. మునుముందు కుందనలాలు పాతిపోకుండ జూడుడు. అతడు పరారీయైనచో జాల ప్రమాదమున్నది. కొందఱను వీరరాఘవరావుకొరకు బంపుడు. సందేహింపకుడు. ఈహత్యలో వారిదువురును భాగస్వాములు. వారిని విడువరాదు. వేగ కానిండు." అని వీరేంద్రకేసరి యనెను.

"వీరన్నా! నీవొనర్చిన నేరములన్నియును నెఱుంగక దొరగారు నీకుద్యోగమిచ్చిరి. అంతమాత్రమున నీ నేరములు రూపుమాసిపోయినవనుకుంటివా? మాధవలాలును నిష్కారణముగా గొట్టిన నేరమొకటి జైలులోనుండి తప్పించుకొనిపోవుట రెండు—పోలీసువారిని నిందించుట మూడు—లాల్‌చందు గృహము దోచుకొనుట నాల్గు—తాలూకాలోని ధనమపహరించుట ఐదు—ఇట్టివంటి నేరములింకను నున్నవి. ఇవి యన్నియు దొరగారెఱుంగరు. వారికీ యుదంతమంతయు వ్రాసి నిన్ను బంధించుట కధికారపత్ర మిరువదినాల్గు గంటలలో దెప్పించుకొందును. అంతవఱకును నీవు బందెలోనుండక తప్పదు. ఇప్పుడు విడచితిమేని మరల నీవు దొరకుదువా? ఎట్లో నిన్ను దెలుసుకొంటిమి. తెలిసికొనిన పిమ్మట విడచుటకు వెఱ్ఱివారమా? కనుక సబుజైలునకు నడువుము." అని సుందరరావనియెను. "చాల కష్టపడి తెలిసికొంటివి. నిన్ను గోవినను నీకు తెలివితేటలు లేవు. ఒక్కొ-

విషయమున నొక్కొక్కరు నీకు సహాయము మొనర్చుచునే యుం
డిరి. మా నీలమ్మ లంచమున కాసించి నా రహస్యము నీ కెఱింగించి
యుండును తగుదానమ్ము నని నీవు నన్ను బట్టుటకు వచ్చితివి.
అంతమాత్రమునకు నేను వెఱువను. ఆయధికారపత్రము రా
కుండ నన్ను బంధించుట నీకు న్యాయముగాదు. నేను నప్ప
గించినవారి సొమ్మునను బంధింపకుండ విడచుట నీకు ధర్మము
గాదు. నీవు మూర్ఖచిత్తుఁడవై నన్ను బంధించినను నీకువచ్చు నధి
కారపత్రముకంటె మునుముందు నన్ను విడువవలసినదను నధికార
పత్రము ముందువచ్చును. నే సందువిషయమై దగు నేర్పాటులన్నియు
నిదివఱకే చేసికొంటిని. నామాటవిని నీవిని బంధింపకున్నచో ముందు
ముందు నీకు ప్రమాదమున్నది. ఆవిషయము మాలోచించుకొమ్ము దొర
తనమువారి సంతకములతోనున్న నా యధికారపత్రములు జూచియు
నన్ను బంధించినచో దొరతనమువారిచే నీవు కొంచబఱచితివని నన్న
మాట. అది నీతలకుఁ దగనిపనియని యెఱుంగుము. నా యధికార
పత్రములు రద్దుచేయుచు నన్ను బంధించుట కధికారపత్రములఁ దెచ్చు
కొనుము. నేను నోరెత్తకుండ సంకెళ్ళతో నిప్పుడు నీవెనుక జైలునకు
సంతోషముతో వచ్చెదను. నే నిన్నివిధముల వేడుచున్నను నామాట
వినకున్నచో నాపైన నీయిష్టము. దొరతనమువారు నాపైనున్న నేరము
లన్నియు నెఱుంగుదురు కలక్టరుగారిని నాగన్న చేతులనుండి రక్షించి
నాబసలోనుంచి, సర్వవిధముల వారికిని, వారి కుటుంబమునకును
మర్యాదలొనర్చి శ్రీవారి కీయుదంతమంతయు నెఱింగించితిని. ఒక్క
విషయమును దాఁచుకొనలేదు. అట్లు దాఁచుకొనుతలంపు నాకెన్నఁ
డును లేదు. నేనా హంతకుని బట్టుకొందునని కోరుటచేతనే వారు
దొరతనమువారికి వ్రాసి నాకు క్షమాపణపత్రము దెప్పించి యిచ్చిరి.
నన్ని హత్యాపరాధకునిగా నియమించిరి. ఉన్న సర్వవిషయములును

నీ కరింగించితిని. వలయునేని నాబసకు రమ్ము. నాతమాషాపత్రము జూపింతును. నాకెట్టి యాధారమును లేకుండ నేనింత బహిరంగముగా గ్రామములో సంచరింతు ననుకొంటివా ? సీతమ్మ నన్ను గనిపెట్టినప్పుడైనఁ జాఱిపోకుండ నుందుననుకొంటివా ?” అని వీరేంద్రకేసరి యనెను.

“కుందనలాలూ ! నీకు వచ్చిన భయ మేమియు లేదు. మీ మామను నీవు జంపితివని యెట్టిమూర్ఖుఁడును ననుకొనఁడు. ఇది యంతయు నెవఁడో పన్నిన పన్నుగడ యైయుండును. అంతమాత్రమున మనము గనిపెట్టలేకుందుమా ? మనమందర మొకటిగలిసి వీరి బసకు వెడలుదము రమ్ము” అని సుందరరావనియెను. వెంటనే యందరును వీరేంద్రకేసరిబసకుఁబోవ నరిగిరి. అచ్చట వీరేంద్రకేసరి తనకు సంబంధించిన కాగితములన్నియు సుందరరావునకు జూపించుచుండెను.

సుందరరావా కాగితములు జూచుటకు మునుముందు కాంతమ్మను బంధించి పిలిపింపవలసినదని సాక్షాత్తుపత్రముతో వ్రాసి రక్షకభటుల కొసంగ బంపించి పిమ్మట కాగితములు జూచుచుండెను.

కాంతమ్మకొఱకు నరిగిన భటులును నొకగంట యగునప్పటికి తిరిగివచ్చి సుందరరావునుగాంచి “ప్రభూ ! మనమీవీరేంద్రకేసరిని బంధించితిమని యామె కెవ్వరో చెప్పిరఁట. ఆమె యామాట విని ‘హరాకి’ యైపోయినది. ఆమె తండ్రిమాత్ర మింటియొద్దనున్నాఁడు. ఏమి సెలవు ?” అని యడిగిరి.

“సరే ఆమెమాత్ర మెక్కడకుఁబోవును.” అని సుందరరావు తనపనిలో నుండిపోయెను. కుందనలాలు తప్పించుకొని పోకుండుటకుఁ దగిన కట్టుబాటులో నుండెనుగాని బంధింపఁబడలేదు.

తొమ్మిదవ ప్రకరణము

విచారణ — వాఙ్మూలము

సుందరరావు వీరేంద్రకేసరిని బట్టుకొని సరిగా నైదుగంటల కాలమైనది. ఇంకను నాతనిని సబుజైలునకుఁ బంపలేదు. కలక్టరుగా రిచ్చిన తపహాసణపత్రముఁగాంచి యాతనిని బంధించుట కవకాశము లేక కాకినాడ కలక్టరుగారికి టెల్లిగ్రాపు నొసంగెను. అచ్చటనుండి సమాధానము వచ్చువఱకు నిరీక్షించి యుండెను. ఇంకను సమాధానము మాత్రము లేదు.

వీరేంద్రకేసరి బసచేయుచున్న గృహముచెంత విశేషముగా జన ముండిరి. వీరేంద్రకేసరిగతి తుదకేమగునో దెలిసికొనవలయునను నభిలాష వారికి నెక్కుడుగాఁగలదు.

ఇంతలో నొకమోటారుకారు వాయువేగ మనోవేగములతో వచ్చి యచ్చట నాగెను. జనము కొంచెము సర్దుకొని మోటారు నకుఁ ద్రోవనొసఁగిరి. సుందరరావుగా రిచ్చిన టెల్లిగ్రాముఁజూచుకొని స్వయముగా కలక్టరుగారే విచ్చేసిరని ప్రజ లనుకొనుచుండిరి.

ఆబండి వీరేంద్రకేసరి యుంటికెదురుగావచ్చి యాగెను. అం దుండి కలక్టరుగారును, వారి సతీమణియు, నింకొక హిందూయువ తియు దిగిరి. ఆ హిందూయువతిని జూచుటతోడనే యందఱును బోల్చుకొనిరి. ఆమె యెవ్వరు? "మాయమైపోయినదని రక్షకభటు లెఱిఁగించిన కాంతమ్మ యీమెయే. కాంతమ్మ కలక్టరుగారి మోటా రుకారులో నెక్కి కూర్చుండుట కవకాశము గలిగినదా" యని యంద ఱాశ్చర్యభరితాత్ములైపోయిరి.

విశేషవర్ణనలతో బాఠకమహాశయులకు విసువుపుట్టించుట కవ కాశములేదు. కలక్టరుగారు వచ్చుచునే విచారణ ప్రారంభించిరి.

సుందరరావు తాను జెప్పవలసినదంతయు జెప్పి రజాకే విశ్వాసరా
వనియు, విశ్వాసరావే వీరేంద్రకేసరి యనియు, వీరేంద్రకేసరియే
పాతూరి వీరన్న యనియుజెప్పి — యాతనిపైనున్న నేరమును విశదీక
రించి చెప్పి — పై కారణముచే వీరన్నను బంధించుట కనుమతియిమ్మని
గోరెను. ఈసంగతు లన్నియు సుందరరా విదివఱకు పైప్రకరణములో
జెప్పినవియే గాన మఱల నిచ్చట నుదహరింపఁబడలేదు.

సుందరరావుగారు చెప్పవలసిన దంతయుఁ జెప్పి తమ యభి
ప్రాయమును విశదీకరించి కూర్చున్న పిమ్మట కలక్టరుగా రిట్లు వచించిరి.

"సుందరరావుగారు వచించినదంతయు సత్యము. ఈ రజాకే
పాతూరి వీరన్న ఈతఁడే వీరేంద్రకేసరి, విశ్వాసరావులు గూడను.
ఈతనిపై —

I మాధవలాలును జంపెనుట.

II జైలులోనుండి తప్పించుకొని పోవుట.

III ధనవంతుల యిండ్లు దోచుకొనుట.

అను మూఁడు నేరము లిప్పు డారోపింపఁబడియున్నవి. ఈవీరన్న
సత్యసంధుఁడను ప్రతిష్ఠ యొక ట్రీగ్రామమును వ్యాపించియున్నది. ప్రజ
లందఱు ఏకగ్రీవముగా నితఁడు సత్యసంధుఁడని యంగీకరించిరి. ఈతని
నేరము లెట్టివో విమర్శింతము.

ఈతఁడు మాధవలాలును జంపెనా? లేదా? ఇది మొదట
విచారింపవలసిన ప్రశ్న. చంపెనని తెలుపు బాతిగుడ్డయు, కఱ్ఱయు,
కత్తియు, నేటిరేయి వీనిగృహంబున లభించిన మొహరుపందలును
సాక్ష్య మిచ్చుచున్నవి. అందులకే సుందరరావుగా రితనిని దొంగదోలె
బంధించిరి. జైలులోనున్న వీరన్నను, సుబ్బన్న గోవిందు లను నాతని
మిత్రు లిరువురును దప్పించిరి. అట్లు వారప్పు డావని చేయకయే
యున్నచో యీహత్యాపరాధకు లెవ్వరో మనము దెలిసికొనుట కవ

కాలము లేకపోయియుండును. వీరన్న నే బొండ్లాడవలయునను కోర్కెతో వీరన్నకుపకార మొనర్పవలయునను నాశతో గాంతమ్మ చెంతనున్న నైదువందల నాతనికిచ్చితి ననుచున్నది. అది సత్యము. ధనాభావముచే వీరన్న యీద్రవ్యము గైకొనెను. ఆద్రవ్యము మాధవలాలును జంపుట చేతనే వానికి లభించినదని మీ రెల్లరభిప్రాయపడి యుండిరి. నోటు వ్రాయించుకొని హామీపత్రముగూడ వ్రాయించి పుచ్చుకొని రాగి పైన నీయక వీరన్నకు మాధవలా లపకార మొనర్చెను. అట్టివానిపై నీతఁ డభియోగము దేవలసినదే కాని స్వతంత్రించి శిక్షింపకూడదు—కాని క్రోధమాగక యాతనినిగట్టిగా కట్టికొట్టి పడవైచి తొందఱలో దనకత్తియుఁ గఱ్ఱయు, తడుపుబాతగుడ్డయు నచ్చటనే మఱచి వెడలి పోయినాఁడు. ఇవియన్నియు వీరన్న జెప్పినమాటలు. ఆతఁడు సత్యవంతుఁడు గాన నాతని మాటలు మనము నమ్మవలయును. అందుచే నీతఁడు హంతకుఁడు గాఁడు, కాని మాధవలాలును గొట్టినందున కాతఁడు శిక్షార్హుఁడు.

II జైలులోనుండి తప్పించుకొనుట—న్యాయస్థు లెన్నికష్టముల కైన నోర్పుసహించి వారి సత్యసంధత్వమును లోకమునకు వెల్లడింప వలయునని కోరుకొందురు. సుబ్బన్న గోవిందు లీతని సత్యప్రవర్తన మెఱింగినవారు గాన నాతని సలహా లేకుండఁ గారాగారమునుండి తప్పించివైచిరి. తప్పింపఁబడుటలో నాతనిదోషము లేదు. అప్పటినుండియు నాతనిపై నేరము లేదని రుజువుచేసికొనుటకై విశేషప్రయత్నము లొనర్చినాఁడు. అట్లు తప్పించుకొని పోయినందుల కీతనిని—తప్పించినందులకు వీనిమిత్రు లిరువురినిఁ గూడ దొరతనమువారు క్షమించిరి. ఇదిగో క్షమాపత్రము. అట్లు క్షమింపఁబడుట కేమికారణమో తరువాతఁ జెప్పెదను.

III ఈతఁడు ధనవంతుల యిండ్లు దోచుకొనుట:—ఈతనివలన దోఁచుకొనబడినవారికి కొంతమాత్రమును నష్టము లేదని వారే యంగీక

రించిరి. వారి యసలు వారి కిచ్చినాఁడు. అన్యాయపువడ్డి మాత్రమే ప్రజలకు బంచిపెట్టినాఁడు. చాలనివారికి తన స్వాంతద్రవ్యము నొసంగినాఁడు. పైసకుగతిలేనివాఁడు భాగ్యవంతుఁ డెట్లయ్యెనో తరువాత జెప్పెదను. వారింటిలోఁడు దోచుటకు కారణము. లక్షాధికారియగు సీతారామిరెడ్డి యీయిరువురివలననే ఫకీరయ్యెను. ఈసంగతి గ్రామస్థులెల్ల రెఱింగినదే. అయినను వీరి నట్టి ఫకీరులుగాఁ జేయక—వారిద్రవ్యముపహరింపక సత్యసంధుఁడై నష్టము లేకుండ పగదీర్చుకొని ప్రజావిశ్వాసమునకుఁ గూడ పాత్రుఁడైన వీరన్న దొంగతనమువారి యనుగ్రహమునకుఁ గూడ పాత్రుఁడై భయవివర్జితుం డయ్యెను. ఈతఁడు చాలమంది ప్రాణములను గాపాడినాఁడు. సుందరరావుగారిని నకాలమృత్యువాతనుండి రక్షించినాఁడు. లోకద్రోహులైన నాగన్న కాంతారావులనుబట్టి దొంగతనమువారికి వశపఱచి గ్రామస్థులందఱి కీతఁ డెనలేని యుపకారములు చేసియున్నాఁడు. కావున ప్రజలెల్ల వీనిని క్షమింతురనియే నాయభిప్రాయము.

కాంతారావు నాగన్నలు నన్నుబంధించి యపకారము బొందవలయునని నన్ను నాభార్యను బట్టుకొనుటకై చాటు పాడొనరించి నామోటారుకారుఁ గూల్చిన యుదంతము మీరందఱును విని యుంటిరి. అప్పుడు వీరేంద్రకేసరిపేరుతో నుండియే మమ్ము రక్షించినాఁడు. మమ్ముం దనగుహకు దోడ్కొనిపోయినాఁడు. మాగాయములు మాన్పించినాఁడు మమ్మెన్నియో విధముల నాదరించినాఁడు. ఈతఁడు ద్రోహి కాఁడు ద్రోహి కిట్టి సద్గుణములుండవు. అప్పుడీతని స్థితిగతులన్నియు జెప్పినాఁడు. మాధవలాలు దినచర్యపుస్తకము చూచినచో నాతని విరోధియెవ్వఁడో దెలియవచ్చును. తద్వారా హంతకుని బట్టవచ్చునని చెప్పినాఁడు—తన్నాపనికి నియమింపుమని గోరినాఁడు. తనపైనున్న నేరములు క్షమించుమని కోరినాఁడు. అట్టివానిని క్షమింప

కుండుట దోషము. నేను క్షమించితిని. పైయధికారులచే నాతనికి క్షమాపణపత్ర మిప్పించితిని రహస్యముగా నీయుద్యోగ మిచ్చితిని. అతండీపనిలోం బ్రవేశించి చేసినపని మీకెల్లరకును విశదమయ్యే యున్నది.

ఆ గుహ చాల పురాతనమైనది. అచ్చట గుహయున్నట్లె యెవ్వరికిని దెలియదు. అందొక ధననిక్షేపమున్నది. వీరు మువ్వురును జైలులోనుండి తప్పించుకొనిపోవుచు గడ్డిచే కప్పబడియున్న నాగుహలో బడిపోయిరి. కాకతాళీయన్యాయముగా వారికాపాటు లాభించినది. అది వారు నివాసముగా నేర్పాటు జేసికొనిరి. ఆద్రవ్యము వీరుపయోగించుకొనిరి. దానితో జాలమంది యనుచరులను బలశాలురను జేర్చుకొనెను. నాకా ధనరాసులన్నియును జూపెను. దొరతనము వారికి తనకు దొరకిననిక్షేపములో సగమిచ్చివైచెను. ఇంతద్రవ్యమాతనికి లభించుటచేతనే యాతండిట్టిదానము లొనరింపంగల్గెను. ఎన్నివిధములచే నాలోచించిచూచినను వీరన్న మిగుల సద్గుణములగల వాండు. అందుచే నాతనిపై నున్న నేరములన్నియు క్షమింపంబడినవి. అతనిపై నేరస్థాపన మొనరించుట కవకాశము లేదు. మాధవలాలును గొట్టిన నేరముగూడ క్షమింపంబడినది. కాని హంతకు డాతండేయని రుజువైనచో మాత్రము శిక్ష తప్పదు. అందుచేతనే తనపై నేరము లేదని రుజువుచేసికొనవలసిన బాధ్యత యతనిపైనే యుంచితిమి. మీరిప్పుడు రజాకును బంధింపంబోవుచుంటిరని విని కాంతమ్మ స్వయముగా నాకి వాడవచ్చి నాభార్యచెంత మొఱవెట్టుకొన్నది. నాకుపకార మొనర్చిన వారి కుపకార మొనర్పవలయునని వెంటనే వచ్చితిని. ఆవీరన్నను విడువుడు. అతని సందియప్రకారము గుందనలాలును వీరరాఘవరావును విమర్శింపవలసియున్నది. వారిని హాజరుపెట్టుడు." అని కలక్టరుగా రూరకుండిరి. ఆహాహా! అభిమానము. వీరన్నపై నింతభిమానము కలక్టరుగారి కెట్లు వచ్చినదో చూచితిరా?

కలక్టరుగారిట్లు సంగ్రహముగా దమ యభిప్రాయమును జెప్పుచున్నంతవఱకును ప్రజలెల్లను మిగుల శ్రద్ధాభక్తులతో వినుచుండిరి. ఎవ్వరికిని రెండవదృష్టి లేదు. "కుందనలాలును, వీరరాఘవరావును విమర్శింపవలసియున్నది" అని కలక్టరుగారనుసరికి ప్రజలెల్లరును కుందనలాలుండువైపునకు దృష్టి సాగించిరి. కుందనలాలు యథాస్థానమున లేడు. సుందరరావాతనివిషయమున నించుక శ్రద్ధగానున్నమాట వాస్తవము. అదేసమయ మనుకొని కుందనలాలేకారణముననో పలాయనసూత్ర మవలంబించినట్లున్నది. వీరేంద్రకేసరి విషయమై విశేషము తెలియంగవలయునను కోర్కెతో నీతనిపోకడ గమనించినవారెవ్వరును లేరు. కుందనలాలు పాఱిపోయెనను గుసగుసలు బయలుదేఱినవి. కలక్టరుగారు దుగ్రులై పోలీసువారిపై మండిపడి వానిజాడ దెలియుటకై నలువుర నల్దిశలం బంపించెను. కొందఱను వీరరాఘవరావుకొఱకు బంపించెను. నలువుర నల్దిశలకుం బంపి కాంతమ్మ తయారుచేసిన ఫలాహారము లారగించుటకై లోనికిం బోయిరి.

కుందనలాలుకొఱకరిగినవారెల్ల నిమిషములో గాలించి వైచిరి. గాని యాతనిజాడ లేశమాత్రమును గానరాలేదు. వీరన్న (ఇంక నీతని మనము వీరన్నయనియే పిలువవచ్చును) కలక్టరుగారి యనుమతిపై మోటారుమీద కుందనలాలు నన్వేషించుటకు బయలుదేరెను. ఒకజట్కాబండిపైం గుందనలాలు సామర్లకోటవైపునకుం బోవుచుండెనని వీరన్న విని మోటారును సామర్లకోట వైపునకుం బోనిచ్చెను.

ఇట వీరరాఘవరావుకొఱకరిగిన రక్షకభటులు వాని యిల్లు ముట్టడించి వీరరాఘవరావు నీవలకు రమ్మని కోరిరి. కాని యేకారణముననో వానియింటిలోనివారెల్ల జాలకంగారు బడుచుండిరి. పోలీసువారు వచ్చిన కొలఁదినిమిషములకే యొక యింగ్లీషుడాక్టరుగూడ వచ్చెను. డాక్టరును జూచినవెంటనే యింటిలోనివారెల్ల గొల్లుమనిరి.

“భయ[illegible] ప్రమాదము లేదు” అనుచు డాక్టరుగారు లోపల ప్రవే శించిరి. డాక్టరుగారితోఁబాటు రామేశ్వరరావుగూడ లోని కరిగి కొలఁది నిమిషములలోననే యివలకు వచ్చి పెండ్‌ను పిలచి “వీర రాఘవరావు నిద్రపోవ మొదలిడి మరణశయ్యపై నున్నాఁ” డని చెప్పి సుందరరావుగారికి కోపాగ్నిని రప్పించి కంపింపఁజేసెను. వెంటనే యాతఁ డరిగి కలెక్టరుగారికి [illegible] సహాయమున్న సుందరరావుగారి కానమా చారము తెలుపఁగానే వెంటనే సుందరరావు పట్టణమునకు బయలుదే రెను నాగిరెడ్డి గర్భము లేమియో తెలిసికొనవలయునను కుతూహల ముతో కాంగ్రెసువారు కూడ సుందరరావు ననుసరించిరి.

వీరు వచ్చుసరికి వీరరాఘవరావు కొనప్రాణములతో నుండెను. డాక్టరుగారు నొసంగిన మందులు గొంతుకయు స్పృహావచ్చి నదేగాని చెప్పలేకపోయెను. మాటవచ్చుటకు వీలు లేదు. వీరరాఘవరావు మంచముపై నుండియే దొరగారిని సుందరరావును గాంచి మెల్ల మెల్లగా నిట్లనియెను.

“నేను మహాపాతకుఁడను. నావంటి పాపాత్ముఁ డీజగతిపై జీవించిన లాభము లేదని స్వయముగా విషపాన మొనరించితిని. ఇఁక దొరగారు శ్రమింపవలసిన పని లేదు. నాగహస్యము లన్నియు వీరన్న మూలమున విచ్ఛేదనములైనవి. అతఁడు లేకున్న నాకింతలో నింతముప్పు రాదు. నే నిట్లు జనిపోవుచుంటిని గాన నాయుదంత మెఱింగించు చుంటిని. నామరణవాఙ్మూలము వ్రాసికొనుఁడు. నేనును గుందనలా లును మూఁడవతరగతి చదువునప్పటినుండియు స్నేహితులము. కుందన లాలు మేనమామయగు మాధవలాలు మిగుల కృపణుఁడు. మాకు క్రమక్రమముగా దుర్గుణములు ముదిరినవి. కాని వెల్లడికాలేదు. పైకి సత్యసంధులుగానే గాన్పించెడివారము. అతఁడు మామాకు విధేయుఁ డుగానే యుండెను. అతని కొకమారు రోగము వచ్చినప్పుడు నిరా

శతో నొక విల్లు వ్రాసి రిజిష్టరు చేయించెను. తరువాత నాతఁడు దైవకృప వలన జీవించెను. ఈతని కప్పుడొక మూసకము దినములు జబ్బుచేసెను. ఎట్లును జీవింపఁజేసెను నద్దైర్యము గుందనలాలునకు దగిన యడిదపులకు మాయింటివారి స్వాధీనమునందను నుండి మాతో నప్పుడే విరోధపడిన సరిదే భద్రకాళియును వేశ్య మాపై సామాన్యమైన కష్టయోగము దెచ్చు ననుభయమున నా సమయమున రెండు వేలును దానికిచ్చి దానిబాధ వదల్చుకొంటిమి. మాకిరువురకును శరీరములు వేరుగాని యభిప్రాయము లొక్కటియె. మాధనలాలు జీవించునని వైద్యుఁ డెలుఁగించినప్పు డాభగవంతుని మనము దిట్టినతిట్లకు పారిమితిలేదు. మారహస్యము నేమి దాచుకొనుట కవకాశము లేక పోయినది. ఆతఁడు క్రమక్రమముగా మా రహస్యములన్నియు దెలిసికొనెను. నన్నాతనియింటి పొలిమేరకు రానుండఁ జేయించెను. మేనల్లుని మిగుల కట్టుదిట్టములలో నుంచెను. ఎన్నికట్లుబాట్లొనరించినను మేము మా ప్రవృత్తి మానలేదు. నూతనముగా రజస్వలయయిన చిత్రజల్లు తారామణి కాతఁడు కిస్తీకిరి మొనర్చెను. నాకెప్పుడెప్పుడు బంగారు బలరాముని మూర్తి బదులివ్వబడుచుండెడివాఁడు. కాని మేము దీసికొనిన సొమ్మునకు రశీదుపుత్రో నోటు వ్రాసి యివ్వవలయును. లక్షల వ్రాసి యిచ్చెడివారము. వీలైనప్పు డప్పు తీర్చుచుండెడివారము. కాని సహవాసము గలిగినపిమ్మట కించుక చిక్కులు యలవాటైనది. ఇక్కడకు సర్వవిద్యాపరిపూర్ణుల మైతిమి. ఆతని దుర్గుణములు నేను గాపాడుటకును, నాకష్టములన్నియు నాతఁడు భరించుటకును మా యేర్పాటు. ఇట్లుండఁ గుందనలా లొకనాఁ డేదియో పనిమీఁద గ్రామములోనికరిగెను. తారామణిపై నాకస్మికముగా సరిదె భద్రకాళి వారంటు చేయించినది. మాపైనున్న యీర్ష్యయే తారామణిపైనను దానికిఁ గలదు. ఏమిచేయుటకును లాలుబోవక కుందనలాలుతో రహస్య

ముగా మాట్లాడవలయునని తారామణి యాతని యింటికిఁ బోయెను. సమయమునకు లా లింటిచెంత లేఁడు. మాధవలాలుకండ్లఁబడినది. వృద్ధున కనుమానము గలిగినది. దానిని తెఱచి యడిగెను. మొదటే మనసుచెడియున్న యాముండనోటిలో మా రహస్య మాఁగినదిగాదు. మాధవలాలు దానిని తెఱదివైచి మిగుల కోపముఁజెంది యప్పుడే యింటికివచ్చి-కుందనలాలును జెడదన్ని విల్లు మార్చివేసెదనని యని-అన్నంతపనియుఁ జేయ మొదలుపెట్టెను"

ఆయాసముచే నొకటిరెండుక్షణము లూరకొని మరల జెప్ప దొడంగెను.

మాధవలాలు ప్రథమకోపము గలవాఁడు. ఆలోచింపకుండ నేపనియును జేయువాఁడుగాఁడు. నాఁటినుండియు దనమేనల్లుని బాలిన కన్న నెక్కు-వహీనముగా జూడ మొదలుపెట్టెను. సొమ్ము ముట్టుకొన నిచ్చెడివాఁడుగాఁడు. చిరాఅనర్గాలు మాత్రము వ్రాయించెడివాఁడు. ఇట్లొకమాసము గడచినది. మా కష్టులవారిబాధలు మెండైనవి. బల రామమూర్తి పెద్ద సొమ్ముదెచ్చి తారామణిమీఁది వారంటు తప్పిం చితిమి. మాకు సొమ్మువచ్చెడిదారి లేకపోయినది. మామర్యాదయుముల కంతు లేకుండఁ బోయినది. మాధవలాలు విచారమునకు మేర లేకుండ బోయినది. మేమెన్నివిధములనో యాలోచించితిమి. ఏమార్గమును మాకు సుకరముగా గాన్పింపలేదు. కట్టకడపట కాతనిని జంపి రెండవ విల్లు తగులఁబెట్టుమని నేనాతనికి సలహానిచ్చితిని. దానికాతఁ డంగీక రింపలేదు. నామాట యాతఁడు వినకుంటచే నా కాగ్రహము వచ్చి యాతనితో సఖ్యము మానితిని. మానుటయేగాక బలరామమూర్తి వగైరాలను ప్రోత్సహించి ఋణము దీర్పవలసినదని కుందనలాలు వేధించితిని. వారిబాధపడలేక కుందనలాలు నాయింటికి స్వయముగా వచ్చి నన్ను బ్రతిమాలెను. నేను బిఱ్ఱబిగిసితిని. తనమామను జంపుట

అంగీకరించితి ననియు — కాని తా నాపని చేయఁజాలననియు, నన్నే యాపని చేయుమనియు బ్రతిమలాడెను. నే నాపని చేయుటకుఁ బదివే లడిగితిని. ఇచ్చెదనని వాగ్దానమిచ్చెను. వాటితో విల్లు పూర్తి యైనదని యు, మరునాఁడు రిజిష్టరు చేయు ననియు — యీరాత్రియే మనకార్యము జక్కబడవలయు ననియు నన్ను గోరెను. అట్లే చేయుదమని నే నంగీకరించితిని. దానికిఁ దగినపన్నుగడ నంతయు బన్నితిమి. నాఁడు సినిమాకు వెడలితిమి. మొదటియాట చూచితిమి. రెండవయాటకు కూడ మే మక్కడనే యున్నట్లు నిదర్శనమునకై టిక్కెట్లుకొని గేటులో టిక్కెట్లు తనిఖీ చేసినట్లు వాటిని జంపి వెంటనే మాధవలాలున్న గృహమునకు వచ్చి పెరటిత్రోవను లోనఁబ్రవేశించితిమి. నాఁడే దురదృష్టవశంబున వీరన్న వ్యవహారము గూడ జరిగినది. వీరన్న మాధవలాలును గట్టి క్రిందఁ బారవైచెను. మాయభిప్రాయ మాతఁడు నిద్రించుచుండు ననియు, నిద్రలో బొడిచి చంపవలయుననియు ననుకొంటిమి. కాని వీరన్నచే బరిభవింపఁబడిన పిమ్మటాతనికి నిద్రపట్టినది కాదు. అందుచే మమ్మాతఁడు జూచెను. నిమిషములో మమ్మాతఁడు జూచెను. చూచినవెంటనే మాయుద్యమమును బోల్తిపెట్టెను. కుందనలాలు పెరటిలోనికి పాఱిపోయెను. వెంటనే నేను పెరటిలోనికరిగి పాఱిపోవుచున్నవానిని బట్టుకొని "యింతవఱకు వచ్చినపిమ్మట పాఱిపోయినను లాభము లేదు. మీమామ మనయుద్దేశమును గ్రహించెను. ఇప్పుడు మనము వెనుదీసితిమేని తప్పు మనకొంప దీయగలఁడు. సందేహింపకుండ జంపుదము రమ్మ"ని యాతనిని బ్రేరేపించి లోనికి దీసికొని పోయితిని."

ఇంతవఱకు జెప్పునప్పటి కాతనికి యెక్కిళ్ళు ప్రారంభమై యొక్క నిమిషములో స్పృహతప్పి పోయినది. ఇం కాతఁడు చెప్పఁజాలఁడని గ్రహించి వెంటనే సుందరరావుగా రాతనిచే నీమరణవాఙ్మూల

ముపై నంతకమెట్టులో జేయించెను. ఒకటిరెండు నిముషములలో వీర రాఘవరావు వియ్యాలవారికారము విడచెను. పోలీసువారు వెడలిరి.

పదియవ ప్రకరణము

—:o:—

వీరరాఘవరావు మరణవాఙ్మూలము పూర్తిగాకుండగనే చని పోయినసంగతులకు పోలీసువారెంతయో విచారించిరి. కుందనలాలు కొఱకు వెళ్లిన పోలీసువారెల్ల జతుదెంచిరిగాని వీరన్నమాత్ర మింకను రాలేదు. కుందనలాలు రాకుండ నికథావర్త్యవసానము తేలదు. రాత్రి తొమ్మిదిగంటలైనది. వీరన్న రాలేదు సరిగదా మోటారుకారుకూడ రాలేదు. వీరన్నకేమియైన ప్రమాదము సంభవించినదేమో యని యందఱును భయపడుచుండిరి. అందఱును గలక్టరుగారి బసలోననే యుండి వీరన్నకొఱకు కెదురు చెప్పులు జూచుచుండిరి. తొమ్మిదిగం టలు దాటునప్పటికి "బుఱ్ఱు, బుఱ్ఱు" మని యరచుచు మోటారువచ్చి గలక్టరుగారి బసయెదుట నాగెను. వీరన్నవచ్చె వచ్చెనని యందఱనిరి. ఆబండియం దెవ్వరో ముగ్గురు నలుగురుండిరి. వారెవ్వరో మనకింకను దెలియలేదు.

వీరన్న బండియాగినవెంటనే క్రిందకు దిగి యింకొకనిని దింపెను. అతని కాలుచేతులు బంధింపఁబడి యున్నవి. ఆబంధింపఁబడిన వానిని గాంచి "కుందనలాలు పట్టుబడె" నని యెల్లరనిరి. నిజమే అతఁడు కుందనలాలే.

వీరన్న కుందనలాలుతోడను వెంటనున్న యిరువురి పోలీసు వారితోడను గలక్టరుగారియెదుట నిల్చి నమస్కరించెను.

కలక్టరుగారు వీరన్నను బహూకరించి కుందనలా లెచ్చటదొ రికెనని ప్రశ్నించిరి. "ప్రభూ! ఇతఁడెట్లో తప్పించుకొని చామర్లకోట వాఱిపోయెను. త్రోవలో నాకావార్త దెలిసి మోటారుపై చామర్ల

కోట వదలితిని నేను వెడలునప్పటి కొక్క నిముషమునకు ముందే మదరాసు మెయిలు బయలుదేరెను. అతఁ డాబండిపై వెడలిపోయె నేమో యని నాకనుమానము గలిగినది పెద్దాపురములో నాతని నెఱుఁగినవా రెవ్వరును లేరు గనుక బండ్లవాండ్రను ప్రశ్నింప గుండసలాలునకు బండి కట్టినవా డగుపించి "యాతఁడు టిక్కెట్టుమాత్రము కొనెను. ఎక్కడకు కొనెనో నాకు తెలియదు." అని చెప్పెను. వెంటనే టిక్కట్లమ్ము వానిని గలుసుకొని కుందసలా లెక్కడకు టిక్కెట్టు గొనెనని యడిగితిని. అతఁడు కుందసలాలును బాగుగా నెఱింగియున్నవా డగుటచే మదరాసునకు రెండవతరగతి టిక్కెట్టుకొనెనని చెప్పెను. వెంటనే టెలిగ్రాపుగది కరిగి రాజమండ్రిపోలీసువారికి టెలిగ్రా మిచ్చితిని రెండవతరగతిలో బయలుదేఱిపోవుచున్న కుందసలా లనువాఁడు 0126 నంబరు రెండవ తరగతి టిక్కెట్టుగలవాఁడు "వానినిబట్టి బంధించుఁడు. నేను మోటారులో వచ్చుచున్నాను.' అని బిగుకుతో టెలిగ్రామిచ్చి దైవవశమున నచ్చట నేయున్న డి. టి. యస్. గారిచేగూడ టెలిగ్రామిప్పించి వెంటనే కారు రాజమండ్రికి పట్టించితిని. డ్రైవరు మిగుల చాకచక్యముతో బండినడపెను. ఎంత చాకచక్యముతో నడపినను మెయిలుతో సమముగా మోటారు నడచునా? మొత్తమున కొక ముప్పావుగంట యాలస్యముగా స్టేషను కరిగితిమి. మెయిలు రాజమండ్రి విడిచిపోయినది. రయిల్వేపోలీసువారు కుందసలాలును బట్టియుంచిరి. అతఁడు బండిలో నెంతల్లరియైనఁ జేసెనఁట. దొరకినదొంగను మనవారు విడిచిపైతురా? నేను మోటారుదిగి కుందసలాలును బహూకరించి సంకెళ్ళతో మోటారులో బడవైచి బజారునకువచ్చి రెండు పెట్రోలుడబ్బాలు కొని కారు వేడెక్కియుండుటచే నొక యరగంట విశ్రమించి మరల బయలుదేఱి యీ యిరువురను సహాయులుగా దీసికొనివచ్చితిని. ఇంత

కాలమునకు నా ప్రతిజ్ఞ తమదయవలన నెఱవేఱినది. ఇం కీతఁడు హంతకుఁ డని ఋజువు జేయఁగలను. ఇప్పటి కాతనిని బంధించుట కను మతి నొసంగుఁడు. ఉదయమున సర్వవిషయంబులును జూచు కొందము." అని చెప్పెను.

ఆవాక్యము లాలించి వీరన్న చాకచక్యమున కంద రాశ్చర్య పడిపోయిరి. సమయమున కాతని కాయూహ దట్టకపోయినచో కుందనలాలింక దొరకుట దుర్లభమైయుండునని వారిలో వారనుకొనిరి. కేసు మరునాఁడు విచారించుటకు కలక్టరుగారు సెలవొసంగిరి. ఎవరి యిండ్లకు వారు పోయిరి. వీరన్న సుందరరావుగారిని గలిసికొని వీర రాఘవరావు వృత్తాంతమంతయు విని యాతఁడు చనిపోయినందుల కెంతయు వగచి, యాతని మరణవాఙ్మూలమైన బూత్రికానందులకు చింతించెను. గ్రుడ్డిలో మెల్ల యనినట్లు కుందనలాలు దొరకినందుల కాతఁ డెంతో సంతోషించుచు నాఁటి కేయి గడపివైచెను.

మరునాఁడు యథాసమయమునకే కుందనలాలు జెప్పునది విననలయు నను కుతూహలముతో ప్రజలెల్లరును విచ్చేసిరి. దొరగారు కూడ సకాలమునకే విచ్చేసిరి. కుందనలాలు సంకెళ్ళతో నొకప్రక్కగాఁ బోలీసువారిమధ్య నిలువంబడియెను. అప్పుడు వీరన్న లేచి యిట్లని చెప్పదొడంగెను.

"న్యాయాధిపా! అపరాధరహస్యపరిశోధకునిగ దొరతనము వారు నియమించినప్రకారము నేను "రజాకు" అను మహమ్మదీయ వేష మునఁ బనిచేయఁ బ్రారంభించితిని. నే నావిషయమునఁ బనిచేయు చుండుట ప్రభువువారు దక్క తదన్యులెఱుంగరు. మాధవలాలు దిన చర్య వ్రాయునని తమకు మనవి జేసికొని యున్నాను. వచ్చిననాఁడే యాదినచర్యపుస్తకము చూచితిని. దానిలో నక్కడక్కడీతని దుర్గుణ ములు వెల్లడిచేయబడి యున్నవి. ఆతఁడు పోయిననాఁడు వ్రాసిన

కాగిత మందుండి చించివేయఁబడినది. ఆకాగిత మేమైపోయినదా యని సంశయించి కుందనలాలు నడిగితిని. ఆతఁడు బుకాయించెను. ఆతఁడు రెండవవిల్లు వ్రాయవలయునని నభిప్రాయమున్నట్లు వ్రాసికొనెను. అందుచే నే ననుమానపడి రెండవవిల్లుకట్ట యెమ్మని కుందనలాలు నడిగితిని. పెట్టెలో లేదని యాతఁడు జవాబుచెప్పెను. ఉన్నది. చూడుమని నేను బలవంతపెట్ట నాయెదుటనే యాపెట్టెలోని కాగితములన్నియు దీసిజూపెను. అందొకదానిమీఁద రక్తములో నడిసిన బొటనవ్రేలిముద్రపడినది. అది రహస్యముగా సంగ్రహించి దానిరహస్యము దెలిసికొంటకై విశ్వాసరావుపేరుతో వాని నాటకకంపెనీఁ బ్రవేశించి యొడంబడికలు వ్రాసి రిజిష్టరు చేయించుకొంటిమి. [illegible]ను వ్రేలుముద్ర లభించినది. రెండును నొకటియే. అనఁగా [illegible]వు చేతులతో నా యినుపపెట్టె నవరించినవాఁడు కుందనలాలేయని స్పష్టముగాఁ దేలినది. నాఁడే సుబ్బరామయ్య కాఫీహోటలులో మాధవలాలు దినచర్యపుస్తకములో జింపఁబడిన కాగితము దొరకినది. వెంటనే వీరేంద్రకేసరి పేరుతో వీరరాఘవునకుత్తరము వ్రాసితిని. వీరరాఘవరావు భయపడి విశ్వాసరావుపేరిట నున్న నన్నే సహాయముగా రమ్మని గోరుటచే పాసికపారినదని యనుకొని వెడలితిని. మే మిరువుర మాతని రహస్యాగారమునందే యుంటిమి. మత్తుపదార్థముచే నాతనికి మూర్ఛ గలిగించునప్పటి కొకవనిత యచ్చటికి వచ్చినది. ఆమె తారామణి. ఆమె కానాటిచరిత్ర తెలియక యారహస్యాగారమునకు వచ్చినది. వచ్చినదానిని బలాత్కారముగా మత్తుమందిచ్చి నాగుపాకు బంపి యాయాగారమంతయు సవరించి దైవకృపవలన నావిల్లు బడసితిని. వీరరాఘవరావు వ్రాసినమరణవాఙ్మూలము నందఱు వింటిరి. ఈహత్య కుందనలాలు, వీరరాఘవులు జేసినదిగాని మరియొకరు జేసినది కాదు. నాగన్న కాంతారావులు పాప మీవిషయ మెఱుఁగరు. కాని మిగుల

ద్రోహులు. దానికి వారు శిక్ష ననుభవించుచున్నారు. ఈహత్యాకారి యెవ్వఁడో తేలగనే యాకేసు విచారణయగును. ఈ సాధనలాలును జంపినవాఁడు కుందనలాలని పైకారణములచే నేను నిరూపించుచున్నాను” అని ముగించెను.

కలెక్టరుగారి యనుమతిపై కుందనలా లిట్లు చెప్ప దొడంగెను. వీరరాఘవరావు జేసిన వినయములను కుందనలాలు చెప్పిన సంగతులను సమానముగా నుండుటచే నంతవఱకు వ్రాయక తరువాత విషయములే పాఠకుల సౌకర్యార్థమై వ్రాయుచున్నాను.

“అట్లు వీరరాఘవరావు నన్ను లోనికి దోడ్కొనిపోయిన పిమ్మట నేను ధైర్యముతో నాస్థలమంతయు బరికించి చూచితిని. తడుపు బాతకుడ్డయు, త్రాడును, కత్తియు నాసమీపమునందే బడియుండెను. అవి గాంచి చకితుఁడనై పోయి నా మామనుసమీపించి కట్టబడి నోటనున్న గుడ్డలుదీసి యిట్లెవరు జేసిరని యడిగితిని. అప్పుడాతఁడు పాతూరివీరన్న తన్నుపట్టుకొనెననియు దానిచ్చుటకనుమతించి నోటును, దాని కిల్లు హామీపత్రమును వ్రాయించి పుచ్చుకొంటెననియు, తరువాత నాద్రవ్యము గాదేమోయను భయముచే పిమ్మట నిచ్చివేసెననియు దాని కాఁపీనన్ను యడిగి బలాత్కారముగా నట్లు గట్టి నోట గుడ్డలు గ్రుక్కి చావమోదెననియు నాతఁడేడ్చుచు వచించెను. నన్నుఁ గొట్టి పెట్టెలోని ద్రవ్యమేమైనఁ బట్టుకొనిపోయెనా యని యడిగితిని. అట్టి దేమియు జేయలేదనియు తాను గండ్డారజావిడితిననియు జెప్పెను. తరువాత నొక్క నిముషమాగి మామా! నీవు నన్ను సర్వవిధముల భ్రష్టుని జేయుచున్నావు. పెండినదయుచివి రెండవవిల్లు వ్రాసితివి. నీవా విల్లు ద్రిప్పెదవా? లేదా? యని ప్రశ్నించితిని. నన్ను మూడుమాసములవఱకు బరీక్షించిగాని విల్లుద్రిప్పనని యాతఁడు స్పష్టముగాఁ జెప్పివైచెను. “అట్లయిన నిన్నుఁ జంపి రెండవ విల్లు తగులంబెట్టిన నేమి

చేయుదు" నని చెలాలును నడిగితిని. అట్లే జేసితివేని పరమేశ్వరుండే నీకు దగినశిక్ష విధించునని యాతఁడనియెను. ముసహ్మాటికిని విల్లు మార్చనాయని యడిగితిని. ప్రాణములపై దీపిచే "అట్లే మార్చెదను. నమ్మకము లేదేని పెట్టెలోనున్న 2. వి. అనుకట్టదీసి చింపివైచి, దహన పరచి నన్ను రక్షింపు" మని యాతఁడు నన్ను బ్రతిమాలెను. ఆ విల్లు చింపి ప్రస్తుతము నేను వ్రాసుకొనుట కాఱువేలుదీసి కొందును. అందుల క్లిష్టపడెదవా? చచ్చెదవా? యని యడిగితిని. నా మామ దాని కంగీక రించెను. అతనిని రక్షింపవలయుననుకొంటిని నా యభిప్రాయమును గ్రహించి వీరరాఘవఁ డిట్లనియెను.

"లాలూ! మీమామను సన్నిధ్యానము తలుచుకొనుము చెప్పు తుడిం పడెను. విన్నాతేంగ శోపుదప్పక జైలునకు బంపించెదను నీదుర్మార్గ మంతయు నాతనికి తెలిసిపోయినది. అతఁడు నన్ను కనుఁగొనును. అది గాక కడివేలు ఋణముల్నవ్వా దాఱువేలెట్లు సరిపోవును. అయోమిత ముగా వచ్చినది కన తీస్కొని కాళ్ళతో గెంటినైవనము ఊరేసి నిప్పంటు చుంసినను మీ మామను నీవు చంపితివని యెవ్వరనరు. ఇచ్చట పాతూరి విరిస్సు తాలూకు లెప్పపాతగుడ్డలును, రత్తయును కత్తియు నున్నవి. వీరిస్సుకి త్తితో పినిసి చంపుము. నేర మాతనిపై కెగిరిపోవును. అతని కుశిక్షయగును. మనము హాయిగా సుఖింపవచ్చు" నని యాతఁడు చెప్పెను.

వెంటనే బలవంతముగా మే మిరువుర మాతని నోట గుడ్డలు గ్రుక్కితిమి. వీరస్సుకత్తిదీసికొని స్వయముగా నా చేతులతో బొడిచి వేయవలయు ననుకొంటిని. కాని చేతులు వడకినవి. నా మామ యెద తెగక గన్నీరు గార్చుచుండెను. కంచెయే చేను మేయునని యెవ్వఁడను కొనును? తల్లి విషమిచ్చునని యెవఁడనుకొనును? కప్ప పామును గ్రుంగునని యనుకొను టెట్లు? కదలమెదలలేని కట్లతో—నోటిగుడ్డ

లతో నొకచో బడియున్న యావృద్ధుఁ డేడ్చుటకంటె నేమి చేయఁ
గలఁడు! అతని కన్నీరుగాంచుటచే నాహృదయము బ్రద్దలైపోయినది.
వెంటనే యాతని కాళ్ళు రెండును బట్టుకొని "మామా! చెప్పుడుమా
టలువిని చేయదలంచిన దాదుర్మార్గమును క్షమింపుము. నేటినుండి
యు నీమనమున కెక్కునట్లు నడచుకొనెదను. నేను పైవారికి బదివే
లప్పుబడితిని. అది తీర్చివేయుము. ఇదివఱకు జేసిన తప్పులన్నియు
క్షమింపుము. ఇక నాదుర్గుణములకు స్వస్తిచెప్పెదను" అని యేడ్చుచు
నంటిని. నాదోషము లాతఁడు క్షమింతునని తలనూచెను. నాకత్తి
యక్కడబడవైచి యాతనికట్లు విప్పబోవుచుండ వీరరాఘవరా వాకత్తి
గైకొని—

"కుందనలాలూ! మీయొక్కరిదోషము లొకరు క్షమించుకొన
గలరుగాని నాదోషములు క్షమించువా రీపృథ్విపై లేరు. ఇంతవఱకు
వచ్చినపిమ్మట నేనింక రిక్తహస్తుడనై పోవలను. అట్లు వెడలుటకు
నాకిష్టము లేదు. నామాటవిని నాయిష్టప్రకార మాచరింతువా సుఖిం
చెదవు. లేదా నీవుగూడ నీమామతోఁబాటు చచ్చెదవు. ఈనేర
మెట్లును నాపైకి వచ్చుట కవకాశము లేదు. కావున నాపని నేచుమా
నను. ఏమందువు? నన్ననుసరించెదవా?" అని నన్నడిగెను.

నే నాతని రెండుకాళ్ళను బట్టుకొని పదివేలరూప్యములు దీసి
కొని మమ్మిరువురను క్షమించి విడువుమని కోరితిని. అతఁ డంగీకరింప
లేదు. క్రియకు వీరరాఘవరావునకు నేను గూడ విరోధిని గావలసి
వచ్చినది. పోనీ వీరరాఘవరావునే జంపివైతుమనుకొన్న ఖడ్గమాతని
చెంతనున్నది గాని నాచెంత లేదు. నే నాలోచించుకొని మఱల దిక్కు
మాలినమనస్సు చెడిపోవ చంపుమని కనుసైగ జేసితిని. మఱల నాబుద్ధి
మారకుండగనే యీకార్యము కొస్త్రయు నిర్వర్తింపవలయునని యాతఁ
డాకత్తిని బలవంతముగా గాఢముగా మా...మా...మ...గుం...డె
ల...లో...గ్రు..."

ఇంతవఱకుఁ జెప్పి కుందనలాలు బోరుమని యేడ్చి కొంతసేపటికి తేరుకొని మరల నిట్లని చెప్పదొడంగెను

"ఆమెయొక్క ప్రేమతోడనే మామామయు దివ మలంకరించెను. అతనిపైబడి బోరుమని యేడ్చుటకైనను వలనుగాకుండ పోయినది. తరువాత వీరరాఘవరావునకు వశ్యుడనై పోయితిని. ఒక్క నిముష మూరకొన్న పిమ్మట నతని యనుమతిపై పెట్టె తెఱచి యావిల్లు దీసితిని. అందున్న రొక్క మాతని కిచ్చివైచితిని. దినచర్య పుస్తకములోని కాగితమును జింపి యాతనికే యిచ్చితిని. వెంటనే మేమిరువురమును నాదుస్తులు మార్చి వెంటనే సినిమాహాలునకుఁ బోయితిమి. ఇంతలో రెండవయాటయు ముగిసినది. వచ్చెడిజనముతోఁ గలుసుకొంటిమి. వారితోఁబాటు కథ చెప్పుకొనుచు నింటికి వచ్చినట్లు వచ్చితిమి. తరువాతి చర్యయంతయు మీరు వింటిరి. అతఁడావిల్లును నా కాగితమును భద్రముగా నే దాఁచెనఁట. కాని యొకనాఁ డేదియో వస్తువు పెట్టి తారామణి కీయఁబోయి పొరబాటున నాదినచర్య పుస్తకమునుండి జింపి యిచ్చిన కాగితములోఁ బెట్టి యిచ్చెనఁట. ఆమె యా కాగిత మేమి చేసినదో యెట్లా సుబ్బరామయ్య హోటలునకు పోయినదో మాకు దెలియదు. ఆ కాగితపు నిలువు చెలియకు కాను యొదో భాగమై యుండును. అది యేచిత్తుకాగితములతోడనో గలిసి పత్రికల చెంతకుఁ జేరియుండును. దైవవశమున నాకట్టు సుబ్బరామయ్య గొనియుండును. అది రజాకు వేషము నున్న వీనిన్నకు జిక్కినది. మా పాపము ఫలించినది. మామామ యాశయము నెఱవేరినది. పరమేశ్వరుఁడు మాకు దగినశిక్ష విధించినాఁడు. ఇందలి సత్యవృత్తాంత మిది. ఇది పూర్ణముగ తెలివితేటలతో నేను జెప్పినయంశము. ఇందసత్య మంతమాత్రమును లేదు. ఆశాపిశాచపీడితుఁడనై నన్ను బెంచి పెద్దచేసిన మామయ్యను దారుణావస్థకు బాలొనర్చిన నేను—అందులకై వీరరాఘవరావును

ప్రోత్సహించిన నేను— ఘోరశిక్షకు పాత్రుఁడను. పాఱిపోయి జీవింప వలయు ననుకొంటిని. నేను జీవించుట కా భగవంతుని యనుజ్ఞ లేదు. పాతూరి వీరన్న దోష మిందేమియు లేదు. ఏపాప మెఱుగని వానిపై నీహత్యాపరాధము బడవైచి యురిస్తంభ మెక్కింపదలంచితిని. పరమేశ్వరుఁడు పాపాత్ములకుఁ దగినశిక్ష విధించును. ధర్మాత్ములఁ గాపాడును నేనింక జెప్పవలసిన దేమియు లేదు ధర్మమే జయించుననియు నా పాపమునకుఁ దగిన ప్రాయశ్చిత్తము గుననియు—ఆశ—అనున దురాశ—ఆపదలకు మూలమనియు జాటుచు నురికంబ మెక్కుటకు సిద్ధముగా నున్నాను.”

అని చెప్పి తన బాహువులను క్రింద పెనవేసి యొసంగి తల వ్రాల్చుకొని నిలువఁబడియెను.

మాధవలాలు గతించిన సంవత్సరమున కీరహస్యభేదనమైనది. నిజమగు హంతకుఁడు విషపాన మొనరించి యీప్రపంచమును విడచి పెట్టెను. కుందనలాలు మాత్రము హంతకుఁడు గాడని యెవ్వరనఁ గలరు?

నకాలములో న్యాయస్థానమున నీకేసు విచారింపఁబడినది. దాని పర్యవసానము మాత్రమే తెలియజేయుచున్నాను.

ఈహత్యకు సంబంధించినవారు కుందనలాలు వీరరాఘవరావులే. అందు వీరరాఘవరా విప్రపంచమే విడచివైచెను. కుందనలాలు వీరరాఘవరావుకంటె కొంచెము సాత్వికుఁడు. అయినను క్షంతవ్యుఁడు గాడు. కావున వానికి ద్వీపాంతరవాసశిక్ష విధించితిని.

ఈహత్యలో సంబంధము లేకున్నను నున్నవారివలె మన మిది వఱకనుమానించి చెఱలో నుంచఁబడిన నాగన్న కాంతారావులు

హానికలుగకున్నను వారొనర్చిన దారుణములకు మితిలేదు. వీరేంద్ర కేసరి సహాయము లేకున్న దొరతనమువారి యుద్యోగస్థులు కొందఱు మరణింపవలసివచ్చును. అట్టివారి నకాలమృత్యువు వాతనుండి రక్షించినందులకు వీరేంద్రకేసరిని దొరతనమువా రభినందించుచు మాధవలాలును గొట్టిన స్వల్పనేరమును క్షమించిరి. వారిరువురకును జన్మఖైదు శిక్ష విధింపఁబడినది.

ఉపసంహారము.

సర్వమానందమయము.

శాంతమ్మ కొంతకాలమునకు కోర్కెలీడేరినవి. మనసారఁగోరి వరించిన పాసూరివీరన్న నుద్వాహమాడినది. ఆ వివాహమునకు మేకీవారన్ దొరసానిగారు వెలలేని బహుమతులా దంపతుల కొసంగిరి. సుందరిగారుకూడ బహుమానము లొసంగెను. ఆదంపతులం గాంచి సంతసింపనివా రెవ్వరును లేరు. వీరన్నకు దొరకిన ద్రవ్యములో న్యాయముగా దొరతనమువారికి భాగము, రావలసియున్నను కలక్టరు గారి రికమెండుపై నా ధనమంతయు నాతని కేదక్కినది. మాధవలాలు వ్రాసిన రెండవవిల్లులో ద్రవ్యములో నాల్గవవంతు దొరతనమునకు— ఒకవంతు బీదవిద్యార్థుల విద్యానిమిత్తమును— ఇంకొకభాగము పెద్దాపురమునందున్న యన్నదానసత్రమునకును— మిగిలినభాగములో సగము కుందనలాలునకును— మిగిలిన సగమును, తిరుపతిదేవాలయపు మరమ్మతులకును నియమించెను ఆ మాధవలాలు కోర్కెలన్నియు

నెఱవేర్పఁబడినవి. తనభాగము సత్యసంధుడగు పాతూరి వీరన్న కొసం గవలసినదని కోరెను. అంద ఱందులకు సమ్మతించిరి. యథాప్రకార ముగా నన్నియు జరిగినవి.

పాతూరి వీరన్న దారిద్ర్యదేవత దూరముగా బారిపోయెను. వీరన్న కదృష్టదినములు వచ్చినవి. వీరన్న పెద్దాపురంబునకు దలమానిక మయ్యెను. అతఁ డా ద్రవ్యముతో నే వ్యవహారమును జేయక యథే చ్ఛగా దినుచు ధర్మతత్పరుఁడై యుండెను.

చదువరి! ఇప్పటికి నాకథ ముగిసినది. ఆశాపిశాచమునకు దాసులైనవా రెట్టికష్టములకు గాలక్రమమున వశ్యులై రో గ్రహిం పుము. దానిబాఱి బడనివారి కెట్టిసన్మానము లభించెనో యూహిం పుము.

సర్వ మానందమయము.

సంపూర్ణము.